RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 310 గురువారం 12 - 06 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## గ్రూప్-1 నియామకాలపై హైకోర్టులో మళ్లీ పిటిషన్లు



గ్రూప్-1 అంశంపై హైకోర్టులో విచారణ

ఈనెల 30వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు

గ్రూప్-1 నియామకాలు ఆలస్యమైతే అభ్యర్థులు నష్టపోతారన్న టీజీపీఎస్సీ

స్టే ఎత్తివేయాలని కోరుతూ హైకోర్టులో 4 పిటిషన్లు దాఖలు

ఈనెల 30వ తేదీన పూర్తి స్థాయి వాదనలు వింటామని హైకోర్టు స్పష్టం

## నేను ఉన్నంత కాలం కాంగ్రెస్‌లోకి
# కేసీఆర్ కుటుంబానికి నో ఎంట్రీ

- రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని రేవంత్ రెడ్డి వ్యాఖ్య
- మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై ఢిల్లీలో చర్చ జరగలేదు
- రెండు రోజుల్లో కాళేశ్వరం డాక్యుమెంట్లు బయట పెడతామని వెల్లడి
- తెలంగాణ ప్రాజెక్టులకు కిషన్ రెడ్డి నిధులు తేలేదని విమర్శ



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తాను పదవిలో ఉన్నంత కాలం కేసీఆర్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీలో ప్రవేశం ఉండదని స్పష్టం చేశారు. ఆ కుటుంబమే తెలంగాణ రాష్ట్రానికి ప్రధాన శత్రువని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఢిల్లీలో బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ, మంత్రులకు శాఖల కేటాయింపు అంశంపై ఢిల్లీలో అధిష్ఠానంతో ఎటువంటి చర్చలు జరగలేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ చేరుకున్న తర్వాత పార్టీలోని ముఖ్య నేతలందరితో సంప్రదింపులు జరిపి, ఆ తర్వాతే శాఖల కేటాయింపుపై తుది నిర్ణయం - మిగతా 2 లో

## కాళేశ్వరంపై ముగిసిన
# కేసీఆర్ విచారణ

- 18 ప్రశ్నలు, 50 నిమిషాల సమయం
- 50 నిమిషాల పాటు ప్రశ్నించిన కమిషన్
- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ
- 115వ సాక్షిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ విచారణ
- ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని కమిషన్ అడగ్గా, కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్‌ను వివరించారు
- కాళేశ్వరం ప్రాజెక్టు అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు కేసీఆర్ అందించారు
- కాళేశ్వరం కార్పొరేషన్ గురించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఆరా
- కరోనా, ఇతర కారణాల వల్ల కాళేశ్వరం కార్పొరేషన్‌కు ఆదాయం రాలేదు



కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు అంశాలపై మాజీ సీఎం కేసీఆర్‌ను 50 నిమిషాల పాటు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారించింది. మాజీ ముఖ్యమంత్రికి 115వ సాక్షిగా కాళేశ్వరం కమిషన్ విచారించింది. జలుబుతో స్వల్ప అనారోగ్యంగా ఉందని, అనారోగ్యం వల్ల విచారణ సమయంలో ఎవరూ ఉండొద్దని మాజీ సీఎం కోరారు. కేసీఆర్ చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పీసీ ఘోష్ మీడియా, ఇతరులు లేకుండానే కేసీఆర్‌ను ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై కేసీఆర్ నివేదికను కమిషన్‌కు ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నివేదికను - మిగతా 2 లో

## తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్య



తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు

తెలంగాణ సర్కారు బడుల్లో ప్రీ ప్రైమరీ తరగతులు

210 పాఠశాలల్లో నర్సరీ,ఎల్‌కేజీ, యూకేజీ ఏర్పాటు

2025-26 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు

ప్రైవేటు స్కూళ్లకు వెళ్తున్న చిన్నారులను ఆకర్షించే యత్నం

తగ్గుతున్న విద్యార్థుల సంఖ్యను నివారించేందుకే ఈ నిర్ణయం

డీఈవోలకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు

## 'ఆపరేషన్ సిందూర్' దెబ్బ..
# రక్షణ బడ్జెట్‌ను అమాంతం పెంచేసిన పాక్!

- పాకిస్థాన్ రక్షణ బడ్జెట్‌లో 20 శాతం పెరుగుదల
- 2025-26 ఆర్థిక సంవత్సరానికి 2.55 లక్షల కోట్ల పాక్ రూపాయల కేటాయింపు
- భారత్‌తో పెరిగిన ఉద్రిక్తతలు, అంతర్గత భద్రతా వైఫల్యాల ప్రభావం
- 'ఆపరేషన్ సిందూర్' ఘటనతో సైన్యంపై పెరిగిన ఒత్తిడి
- ఆర్థిక కష్టాల్లోనూ సైనిక వ్యయం పెంపుపై ప్రతిపక్షాల తీవ్ర విమర్శలు



భారత్‌తో సరిహద్దు ఉద్రిక్తతలు తీవ్రస్థాయిలో కొనసాగుతున్న వేళ, అంతర్గతంగా భద్రతా వైఫల్యాలపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో పాకిస్థాన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రక్షణ బడ్జెట్‌ను ఏకంగా 20 శాతం పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు పాక్ ఆర్థిక మంత్రి మహమ్మద్ ఔరంగజేబ్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌లో సైనిక వ్యయానికి పెద్దపీట వేశారు. తాజా బడ్జెట్ ప్రతిపాదనల ప్రకారం, రక్షణ రంగానికి 2.55 లక్షల కోట్ల పాకిస్థానీ రూపాయలు (సుమారు 9 బిలియన్ డాలర్లు) కేటాయించారు. గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఈ కేటాయింపులు 2.12 లక్షల కోట్ల రూపాయలు (సుమారు 7.44 బిలియన్ డాలర్లు)గా ఉన్నాయి. ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరిన విషయం తెలిసిందే. భారత పాలిత కశ్మీర్‌లో 26 మంది హిందూ - మిగతా 2 లో

## ఉగ్రవాదం మిమ్మల్ని తిరిగి వెంటాడుతుంది



జైశంకర్ స్ట్రాంగ్ వార్నింగ్

యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డర్ లయన్,ఈయూ విదేశాంగ చీఫ్ ఖాజా కల్లాస్‌తో భేటీ

ఈయూకు భారత్ ఎంతో నమ్మకమైన వాణిజ్య భాగస్వామి

140కోట్ల భారతీయుల్లో అనేక మంది నైపుణ్యం ఉన్న కార్మికులు ఉన్నారు

చైనా కన్నా ఇండియా నమ్మకమైన వాణిజ్య భాగస్వామి

జై శంకర్ విదేశాంగ మంత్రి

యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డర్ లయన్,ఈయూ విదేశాంగ చీఫ్ ఖాజా కల్లాస్‌తో భేటీ అయ్యారు భారత విదేశాంగ మంత్రి జైశంకర్. ఈయూతో ఉన్నత స్థాయి వాణిజ్య చర్చల కోసం బ్రస్సెల్స్?కు వెళ్లిన జైశంకర్, వీరితో సమావేశమై భారత్ ప్రాముఖ్యాన్ని వివరించారు. ఈయూకు భారత్ ఎంతో నమ్మకమైన - మిగతా 2 లో

## యోగాంధ్రకు సర్వం సిద్ధం




గిన్నిస్ రికార్డు కోసం భారీ సన్నాహాలు

జూన్ 21న విశాఖలో 5 లక్షల మందితో యోగాంధ్ర కార్యక్రమం

ప్రధాని మోదీ పాల్గొనే ఈవెంట్‌తో గిన్నిస్ రికార్డుపై ఏపీ గురి

కోటి 90 లక్షల మందికి పైగా యోగాంధ్రలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్

రాష్ట్రవ్యాప్తంగా లక్షకు పైగా ప్రాంతాల్లో యోగా ప్రదర్శనలు

## కొత్త విద్యా సంవత్సరం వేళ
# 'తల్లికి వందనం'

- సూపర్ సిక్స్‌లో మరో ముఖ్యమైన హామీకి సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్
- కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పూర్తి సందర్భంగా ఈ పథకం అమలు
- ఈ సందర్భంగా రేపు తల్లులకు కానుకగా తల్లికి వందనం పథకం ప్రారంభం
- తల్లికి వందనం నిధులు విడుదలకు కూటమి ప్రభుత్వ నిర్ణయం
- చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా ప్రతి తల్లికీ లబ్ధి
- 67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపు
- ఈ పథకం కింద తల్లుల ఖాతాల్లో రూ. 8,745 కోట్లు జమ చేయనున్న ప్రభుత్వం
- ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, దీపం-2 అమలు



సూపర్ సిక్స్‌లో మరో ముఖ్యమైన హామీకి ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా గురువారం నాడు తల్లికి వందనం నిధుల విడుదలకు ఆమోదం తెలిపారు. ఈ మేరకు 67 లక్షల మంది విద్యార్థుల తల్లల ఖాతాల్లో నగదును సర్కార్ జమ చేయనుంది. ఎంత మంది పిల్లలుంటే అంత మందికి తల్లికి వందనం ఇస్తామన్న మేనిఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయించారు. 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం వర్తింపు చేయనుంది. ఈ మేరకు రూ. 8,745 కోట్లను ప్రభుత్వం గురువారం నాడు తల్లుల ఖాతాలో జమ చేయనుంది. 1వ తరగతిలో - మిగతా 2 లో

## విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు




సైయెంట్, ఏఐసీటీఈతో ఏపీ సర్కార్ కీలక ఒప్పందం

సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ ప్రతినిధులతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి విభాగం మధ్య అవగాహన ఒప్పందం

విద్యాసంస్థల్లో వ్యాపార దృక్పథం, మేధోసంపత్తి (ఐపీ) సృష్టితో పాటు స్టార్టప్ సంస్కృతి ప్రోత్సాహింపు

ఐ-కేర్, ఐ-కేఫ్ కేంద్రాలను,ఇంజినీరింగ్ కాలేజీల్లో మేధోసంపత్తి హక్కులు,సాంకేతిక బదలాయింపు కేంద్రాల ఏర్పాటు

# కొత్త విద్యా సంవత్సరం వేళ 'తల్లికి వందనం'

మొదటిపేజీ తరువాయి

అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్?లో చేరిన విద్యార్థులకు కూడా తల్లికి వందనం అమలు చేయనుంది. అడ్మిషన్లు పూర్తై డేటా అందుబాటులోకి రాగానే వారి తల్లుల ఖాతాల్లో నిధులను జమ చేయనున్నారు. ఈ మేరకు విధి విధానాలను ఖరారు చేస్తూ నేడు జీవో విడుదల చేయనున్నారు. సచివాలయంలో మంత్రి నారా లోకేశ్‌తో కలిసి సమీక్ష నిర్వహించిన సీఎం ఈ మేర కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మరోవైపు సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతున్న వారందరూ దీనికి అర్హులు. ప్రతి విద్యార్థికి ఏటా రూ.15,000లు అందించనుంది. ఓ కుటుంబంలో ఎందరు పిల్లలున్నా, అందరికీ పథకం వర్తిస్తుంది. తద్వారా విద్యార్థులకు ఆర్థిక భరోసా లభించనుంది. తల్లులకు అభినందనలు - విద్యార్థులకు శుభాకాంక్షలు : కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా తల్లికి వందనం అమలుకు శ్రీకారం చుట్టామని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తల్లులకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. బడికి వెళ్లే పిల్లలందరికీ



తల్లికి వందనం అందుతుందని చెప్పారు. ఇప్పటికే అన్న క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, పింఛన్ల పెంపు, దీపం-2 అమలు చేశామని లోకేశ్ వివరించారు.

# విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు



మొదటిపేజీ తరువాయి

యువతలో వ్యాపార నైపుణ్యం, స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ సైయెంట్, ఏఐసీటీఈతో ఏపీ సర్కార్ కీలక ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ ప్రతినిధులతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి విభాగం అధికారులు అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఇది త్రైపాక్షిక ఒప్పందం. తద్వారా నగర ఆధారిత ఇన్నోవేషన్ క్లస్టర్లను ప్రారంభించేందుకు సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ సహకారం అందించనున్నాయి. మొదటగా విశాఖ నుంచి ఇవి ప్రారంభం కానున్నాయి. విద్యాసంస్థల్లో వ్యాపార దృక్పథం, మేథోసంపత్తి (ఐపీ) సృష్టితో పాటు స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించనున్నారు. ఇందుకు విద్యార్థులు, అధ్యాపకులు, సంస్థలలో నైపుణ్యాలు, సామర్థ్య పెంపునకు కృషి చేయనున్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యాసంస్థలు, పరిశ్రమలు, పెట్టుబడుదారుల మధ్య సహకారాన్ని పెంపొందించనున్నారు. ఇందులో భాగంగా ఐ-కేర్, ఐ-కేఫ్ కేంద్రాలను స్థాపించడంతో పాటు ఇంజినీరింగ్ కాలేజీల్లో మేథోసంపత్తి హక్కులు, సాంకేతిక బదలాయింపు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ముఖ్యంగా విశాఖ ప్రాంతంలోని విద్యాసంస్థలపై దృష్టి సారించనున్నారు. ఈ మేరకు బూట్ క్యాంప్స్, హ్యాకథాన్లు, ఇన్నోవేషన్ ఫెయిర్స్, ఎంటర్ ప్రెన్యూర్?షిప్ కాంపిటీషన్స్ నిర్వహిస్తారు. క్లస్టర్ స్థాయి కాంక్లేవులు, పరిశ్రమ నిపుణులతో మార్గనిర్దేశ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విద్యార్థులు, అధ్యాపకుల్లో వీటికి సంబంధించిన శిక్షణ, సామర్థ్యం పెంపునకు కృషి చేయనున్నారు. వివిధ రాష్ట్ర విభాగాల మధ్య సమన్వయం కోసం నోడల్ ఆఫీస్?గా ఏపీఎస్ఎస్?డీసీ వ్యవహరించనుంది.

# కాళేశ్వరంపై ముగిసిన కేసీఆర్ విచారణ

మొదటిపేజీ తరువాయి

కూడా కేసీఆర్ అందించారు. మాజీ సీఎం కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలను అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని కమిషన్ అడగ్గా, కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి కేబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. అందుకు సమాధానంగా కేబినెట్ ఆమోదంతోనే ఆనకట్టల నిర్మాణం జరిగిందని కేసీఆర్ చెప్పారు. అలాగే వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం జరిగిందన్నారు. ఈ కాళేశ్వరం నిర్మాణానికి సంబంధించిన అన్ని అనుమతులు తీసుకున్నామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు కేసీఆర్ అందించారు. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేశామని కేసీఆర్ తెలిపారు. కాళేశ్వరం వేగంగా పూర్తి చేసేందుకే కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ వివరణ అడగ్గా, ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని ఆయన సమాధానం ఇచ్చారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు, సాంకేతిక అంశాలు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం చేపట్టినట్లు కేసీఆర్ వివరించారు. జీవో నంబర్ 45ను కమిషన్‌కు కేసీఆర్ ఇచ్చారు. ఆపరేషన్స్ అండ్ మెయిన్‌టెన్స్ బుక్‌ను కూడా కమిషన్?కు మాజీ ముఖ్యమంత్రి సమర్పించారు. కాళేశ్వరం నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం : అలాగే బ్యారేజీల్లో ఎంత నీరు నిల్వచేయాలని మీరు ఆదేశాలు ఇచ్చారా అని కేసీఆర్‌ను కమిషన్ అడగ్గా, ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని ఆయన బదులిచ్చారు. నీటిని మళ్లించేందుకు ఎంత నిల్వ చేయాలన్నది సాంకేతిక బృందం చూసుకుంటుందని తెలిపారు. నీటి నిల్వ అనేది రాజకీయపరమైన నిర్ణయం కాదని, కరోనా, ఇతర కారణాల వల్ల కాళేశ్వరం కార్పొరేషన్‌కు ఆదాయం రాలేదని చెప్పారు. ప్రభుత్వం గ్యారెంటీ ఇచ్చినందున ఆ మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించిందని కేసీఆర్ వివరాలు వెల్లడించారు. మూడు చోట్ల ఆనకట్టలు కట్టాలని వ్యాప్కోస్ సిఫారసు చేసిందన్నారు. కాళేశ్వరం నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చామన్నారు. ప్రత్యేకంగా క్వాలిటీ కంట్రోల్? విభాగాన్ని ఏర్పాటు చేశామని, ఒక ఈఈ అక్కడ అందుబాటులో ఉండేలా చూశామని తెలిపారు. ఆపరేషన్?, నిర్వహణ కోసం రూ.280 కోట్లు కేటాయించామని కమిషన్‌కు కేసీఆర్ వివరించారు. 4 వేల మంది ఇంజినీర్లు పరిశీలన : రీఇంజినీరింగ్ అంశాన్ని 4 వేల మంది ఇంజినీర్లు పరిశీలించారని మాజీ సీఎం కేసీఆర్ తెలిపారు. తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్ల ఎత్తులో ఆనకట్ట నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని కేసీఆర్ వివరించారు. ఎస్ఆర్ఎస్‌పీ మొదలు గోదావరి మొత్తం



వ్యాప్కోస్ సంస్థ సర్వే చేసిందని కమిషన్‌తో పేర్కొన్నారు. కేసీఆర్‌తో పాటు బీఆర్కే భవన్‌లోకి 9 మంది : కమిషన్ నోటీసుల నేపథ్యంలో కేసీఆర్ గత కొన్నాళ్లుగా సంప్రదింపులు జరిపారు. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆయనతో పలుమార్లు సమావేశమయ్యారు. న్యాయవాదులు, విశ్రాంత ఇంజినీర్లతో చర్చించి అవసరమైన వివరాలు, సమాచారం, డాక్యుమెంట్లు సిద్ధం చేసుకున్నారు. ఎర్రవల్లిలో ఉన్న కేసీఆర్ ఉదయం అక్కడినుంచి నేరుగా కమిషన్ కార్యాలయం బీఆర్కే భవన్ చేరుకున్నారు. కేసీఆర్ విచారణ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు అక్కడకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కేసీఆర్‌తో పాటు 9 మంది బీఆర్ఎస్ నేతలను మాత్రమే బీఆర్కే భవన్ లోపలికి అనుమతించిన, కేసీఆర్? విజ్ఞప్తి మేరకు విచారణ సమయంలో అతని దగ్గర ఎవరూ లేరు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్- కాగ్ నివేదిక సహా విజిలెన్స్ విభాగం, ఎన్డీఎస్?ఏ ఇచ్చిన నివేదికను కమిషన్ పరిశీలించింది. విచారణ దాదాపుగా పూర్తయిన తరుణంలో విధానపర నిర్ణయాలు, ఆర్థికపర అంశాలపై మాజీ మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఈ నెల 5నే కేసీఆర్ హాజరు కావాల్సి ఉన్నా ఆరోగ్య కారణాల రీత్యా మరో తేదీ అడగడంతో విచారణ నేటికి వాయిదా వేశారు. ఇప్పుడు కేసీఆర్‌ను విచారించడంతో 115 మందిని విచారించినట్లు అయింది.

# 'ఆపరేషన్ సిందూర్' దెబ్బ.. రక్షణ బడ్జెట్‌ను అమాంతం పెంచేసిన పాక్!



మొదటిపేజీ తరువాయి

యాత్రికుల మృతికి కారణమైన ఉగ్రదాడి అనంతరం, రెండు అణ్వస్త్ర దేశాల మధ్య క్షిపణులు, డ్రోన్ల దాడులు చోటుచేసుకున్నాయి. మే ఆరంభంలో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం ఇంకా చల్లారలేదు. ఈ నేపథ్యంలో దేశ రక్షణకే తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని ఆర్థిక మంత్రి మహమ్మద్ ఔరంగజేబ్ స్పష్టం చేశారు. అయితే, మొత్తం ప్రజా వ్యయాన్ని 7 శాతం తగ్గించి 17.57 లక్షల కోట్ల రూపాయలకు (సుమారు 62 బిలియన్ డాలర్లు) పరిమితం చేసినప్పటికీ, రక్షణ వ్యయాన్ని గణనీయంగా పెంచడం గమనార్హం. పర్యావరణ మార్పుల వల్ల తీవ్రంగా నష్టపోతున్న పాకిస్థాన్, విద్య, వ్యవసాయం, వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్ట నివారణ చర్యల కంటే రక్షణ రంగానికే అధిక నిధులు కేటాయించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఈ వ్యయ పెంపునకు గల వ్యూహాత్మక కారణాలను వివరించారు. "సాంప్రదాయ యుద్ధంలో భారత్‌ను ఓడించిన తర్వాత, ఇప్పుడు ఆర్థిక రంగంలో కూడా మనం వారిని అధిగమించాలి. కేవలం సైనికంగానే కాకుండా, ఆర్థికంగా కూడా పాకిస్థాన్ ముందుకు సాగాలి" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇటీవలి సంక్షోభాల సమయంలో, ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' ఘటనలో పాకిస్థాన్ సైనిక దళాల సన్నద్ధత, ప్రతిస్పందన సామర్థ్యంలోని లోపాలు బహిర్గతమయ్యాయని తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సైనిక సామర్థ్యాన్ని పునరుద్ధరించుకోవడానికి, దేశీయంగా సాయుధ బలగాలపై విశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి ఈ బడ్జెట్ పెంపు ఒక రక్షణ వ్యూహంగా కనిపిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, రక్షణ రంగానికి ఇంత భారీ మొత్తంలో నిధులు కేటాయించడంపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే బలహీనంగా ఉన్న ఆర్థిక వ్యవస్థపై ఈ నిర్ణయం మరింత భారం మోపుతుందని, కీలకమైన పౌర రంగాల నుంచి నిధులను పక్కదారి పట్టిస్తుందని వారు ఆరోపిస్తున్నారు.

# ఉగ్రవాదం మిమ్మల్ని తిరిగి వెంటాడుతుంది

మొదటిపేజీ తరువాయి

వాణిజ్య భాగస్వామి అని జైశంకర్ చెప్పారు. 140కోట్ల భారతీయుల్లో అనేక మంది నైపుణ్యం ఉన్న కార్మికులు ఉన్నారని, చైనా కన్నా ఇండియా నమ్మకమైన వాణిజ్య భాగస్వామి అని తెలిపారు. ఈ క్రమంలోనే పాకిస్థాన్- భారత్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిణామాలపైనా మాట్లాడారు జైశంకర్. "మీకు ఒక విషయం గుర్తు చేయాలని అనుకుంటున్నాను. గతంలో ఒసామా బిన్ లాడెన్ అనే ఒక వ్యక్తి ఉండేవాడు. ఆయనతో పాటు అనేక మంది అనుచరులు పాకిస్థాన్‌లోని మిలటరీ స్థావరంలో చాలా ఏళ్లు సురక్షితంగా ఉన్నారు. ప్రపంచమంతా అర్థం చేసుకోవాల్సిన విషయం ఏంటంటే- ఇక్కడ భారత్, పాకిస్థాన్ మధ్య గొడవ సమస్య కాదు. ఇదంతా ఉగ్రవాదంపైనే జరుగుతుంది. భవిష్యత్తులో అదే ఉగ్రవాదం మిమ్మల్ని వెంటాడుతూ వస్తుంది. భారత్?కు చాలా ఏళ్లుగా ఓ సమస్య ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన కొద్ది రోజుల్లోనే భారత్? సరిహద్దులను ఆక్రమించుకున్నారు. తమ దేశంలోని కశ్మీర్?లోకి పాకిస్థాన్? ఆక్రమణదారులు వచ్చారు. ప్రపంచంలోనే అనేక దేశాలు ముఖ్యంగా పాశ్చాత్య దేశాలు దీనికి మద్దతు తెలిపాయి. అవే దేశాలు ఇప్పుడు అంతర్జాతీయ సూత్రాలపై చర్చిద్దామని పిలుపునిస్తున్నాయి."మరోవైపు రష్యా- ఉక్రెయిన్? యుద్ధంపై భారత్ వైఖరిని జైశంకర్? పునరుద్ఘాటించారు. రెండు వర్గాల మధ్య తలెత్తిన విబేధాలు యుద్ధంతో పరిష్కారం కావన్నారు. యుద్ధం నుంచి సమస్యకు పరిష్కారం వస్తుందనే నమ్మకం తమకు లేదని స్పష్టం చేశారు. రష్యాతో పాటు ఉక్రెయిన్?తో కూడా తమ దేశానికి బలమైన సంబంధాలు



ఉన్నాయని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్? నమ్ముతారా? అన్న ప్రశ్నకు జైశంకర్ బదులిచ్చారు. "భారత్? వాణిజ్య సంబంధాలను ట్రంప్? బలోపేతం చేస్తున్నారు. మా దేశానికి ప్రయోజనం చేకూర్చే ప్రతి సంబంధాలను పెంపొందించుకోవడమే మా లక్ష్యం. ముఖ్యంగా అమెరికాతో సంబంధాలు మాకు చాలా ముఖ్యం. అధ్యక్షుడిగా ఎవరు ఉన్నారనేది ముఖ్యం కాదు" అని క్లారిటీ ఇచ్చారు.

# గ్రూప్-1 నియామకాలపై హైకోర్టులో మళ్లీ పిటిషన్లు



రాష్ట్రంలో గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని కోరుతూ హైకోర్టులో 4 పిటిషన్లు దాఖలయ్యాయి. గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జామ్? సెంటర్ల కేటాయింపు, మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని పలువురు అభ్యర్థులు గతంలో తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. కాగా గత నెలలోనే ఈ పిటిషన్లపై హైకోర్టులో వాదనలు జరిగాయి. పునర్‌మూల్యాంకనం చేయాలని లేదా మరోసారి ప్రధాన పరీక్ష(మెయిన్స్) నిర్వహించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోరారు. అభ్యర్థులు కేవలం అపోహపడుతున్నారని, నిపుణులతో మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం చేయించామని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గ్రూప్-1 నియామకాలు ఆలస్యమైతే ఎంపికైన అభ్యర్థులు నష్టపోతారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. వాదనలు విన్న హైకోర్టు గ్రూప్-1 నియామకాలపై స్టే విధించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్? ప్రక్రియ పూర్తి చేయొచ్చని ఆదేశించింది. గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని : టీజీపీఎస్సీ గ్రూప్-1 నియామకాలపై విధించిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ గ్రూప్-1కు ఎంపికైన 4 అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానంలో వేర్వేరుగా పిటిషన్లను దాఖలు చేశారు. ఈరోజు విచారణ సందర్భంగా స్టే వెకెట్ పిటిషన్లపై వాదనలు జరిగాయి. కౌంటరు దాఖలు చేసేందుకు టీజీపీఎస్సీ, ఇతర న్యాయవాదులు సమయం కోరారు. విచారణను ఆలస్యం చేయొద్దని, దీని వల్ల ఎంపికైనటువంటి అభ్యర్థులకు ఇబ్బందులు ఉంటాయని హైకోర్టు తెలిపింది. వినిపించిన వాదనలే మళ్లీ వినిపించొద్దని, ఈనెల 30వ తేదీన పూర్తి స్థాయి వాదనలు వింటామని హైకోర్టు స్పష్టం చేసింది.

# నేను ఉన్నంత కాలం కాంగ్రెస్‌లోకి కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదు



తీసుకుంటామని ఆయన తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ప్రధానంగా కర్ణాటకలో కులగణన అంశంపై మాత్రమే అధిష్ఠానంతో చర్చించినట్లు రేవంత్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే ప్రజల ముందు ఉంచుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే రెండు రోజుల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను బహిర్గతం చేస్తానని ఆయన వెల్లడించారు. ఈ ప్రాజెక్టులో జరిగిన అవకతవకలు, ఇతర అంశాలపై స్పష్టత ఇస్తామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాకుండా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా కిషన్ రెడ్డి కేంద్రం నుంచి నిధులు తీసుకురాలేకపోయారని ఆయన విమర్శించారు.

# తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్య

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లోనూ ఇకపై ప్రీ ప్రైమరీ విద్యను అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల నిర్వహణకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచే ప్రవేశాలు కల్పిస్తున్నారు. అయితే, ప్రైవేటు పాఠశాలల్లో మాత్రం మూడేళ్ల వయసు నుంచే నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ వంటి ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్న వయసులోనే పునాది విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రైవేటు కాన్వెంట్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ పరిణామం ప్రభుత్వ పాఠశాలల్లో ఏటా విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గడానికి ఒక కారణంగా ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో, ప్రభుత్వ పాఠశాలల్లో కూడా శిశు విద్యను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం సంకల్పించింది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 210 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో విద్యార్థులను చేర్చుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారులకు (డీఈవోలకు) స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

# యోగాంధ్రకు సర్వం సిద్ధం

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 21న ఆంధ్రప్రదేశ్‌లో చరిత్ర సృష్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేస్తోంది. "యోగాంధ్ర" పేరుతో విశాఖపట్నం కేంద్రంగా జరగనున్న ఈ మహా కార్యక్రమంలో ఏకంగా 5 లక్షల మంది పాల్గొనేలా ప్రణాళికలు రచించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరుకానుండటంతో దీనికి మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భారీ యోగా ప్రదర్శన ద్వారా సూరత్‌లో నెలకొల్పిన గిన్నిస్ ప్రపంచ రికార్డును అధిగమించడంతో పాటు, 108 సూర్య నమస్కారాలతో మరో ప్రపంచ రికార్డును నెలకొల్పాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు యోగాంధ్ర నోడల్ అధికారి, ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు తెలిపారు. ప్రజల్లో యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, వారిని ఆరోగ్యవంతులుగా, మానసికంగా దృఢంగా తీర్చిదిద్దాలనేది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్ష అని కృష్ణబాబు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఒక ప్రజా ఉద్యమంలా, క్యాంపెయిన్ మోడ్‌లో నెల రోజుల పాటు (మే 21 నుంచి జూన్ 21 వరకు) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక జీవనశైలిలో ప్రతి ఒక్కరూ తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారని, యోగా, ప్రాణాయామం, ధ్యానం వంటివి ఈ ఒత్తిడిని జయించడానికి ఎంతగానో దోహదపడతాయని ఆయన వివరించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
గురువారం 12 - 06 - 2025

# ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులను చేర్చు కొనుటకు లక్ష్యం పూర్తి చేయాలి

### జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి జినుకుల శ్యాంసుందర్



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 11** : జిల్లాలోని వసతి గృహాలలో విద్యార్థులను చేర్చుకొనుటకు లక్ష్యం పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా షెడ్యూల్ కులంల అభివృద్ధి అధికారి జినుకుల శ్యాంసుందర్ ఆదేశించారు. బుధవారం జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు.విద్యా సంవత్సరం ప్రారంభ మవుతున్నందున విద్యార్థులను వసతి గృహాలలో చేర్పించుటకు తల్లిదండ్రులకు ప్రేరణ కలిగించాలని సూచించారు.ఆత్మకూర్ ఎం మోటకొండూరు. బాలుర వసతి గృహాలను సందర్శించి పరిసరాలను శుభ్రంగా పారిశుధ్యం పై ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థులకు అనువైన వాతావరణం పరిస్థితులను కల్పించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న మెనూ ను కచ్చితంగా పాటించాలని, అన్ని బోర్డు మీద సూచించాలని తెలిపారు.

# నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెర వేరనున్న సొంతింటి కల

### తాజా మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 11. :** నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సొంతింటి కల నెరవేరుతుందని , తాజా మాజీ కౌన్సిలర్ పడిగేల రేణుక ప్రదీప్ తెలిపారు. బుధవారం పట్టణంలోని 23 వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణం కోసం, భూమి పూజ , శంకుస్థాపనలు ముగ్గు పోసే కార్యక్రమాలు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. తమ వార్డులో 21 మందికి ఇండ్లు లేని నిరుపేదలకు మంజూరు చేయడం జరిగిందన్నారు. వార్డులో 236 మంది ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తులు చేసుకోగా ,86 మందికి మంజూరు చేయడం జరిగిందని ,అందులో మొదటి విడతగా 21 మందికి పత్రాలు జారీ చేసినట్లు తెలిపారు. మిగతా దరఖాస్తుదారులు ఎవరు కూడా నిరాశకు లోను కావద్దని ప్రతి ఒక్కరికి ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తామని సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడితే ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలతో పేదవాడికి సొంతిల్లు నిర్మాణం చేపట్టాలని ,ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పేదవారి కళ్ళలో ఆనందం కనబడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాపకంగా ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ ప్రజలు సొంతిల్లు లేక అద్దెలు కట్టలేని దుస్థితిలో ఉన్న పేద ప్రజలకు సొంతిల్లు కలను నిజం చేస్తు ఇందిరమ్మ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు విడుతల వారీగా మంజూరు చేస్తూ పేద ప్రజలకు కనీస మౌలిక వసతులు ప్రభుత్వ ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు రవివర్ధన్, పోకల నాగరాజు, బర్రె ప్రభాకర్ ,నర్సింగరావు, ప్రవీణ్ ,నవీన్, సాయి, ఎల్లమ్మ, మాధవి, కృష్ణమ్మ, అండాలు, వార్డు ప్రత్యేక అధికారి పొట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యార్థుల బస్సు పాస్ చార్జీల వెంటనే తగ్గించాలి

### గొప్పలు చెప్పే సీఎం పేదలు భవిష్యత్తులో ఎదగకుండా తుంగలో తొక్కడ మే

### అట్టడుగు వర్గాల ను చదువుకు దూరం చేసే కుట్ర లో భాగం

### పి డి ఎస్ యు, పి వై ఎల్. రాష్ట్ర కార్యదర్శి బేజాడి కుమార్



**భువనగిరి ప్రతినిధి తెలంగాణ సేన న్యూస్, జూన్ 11 :** విద్యార్థుల బస్ పాస్ చార్జీలు పెంచడం శోచనీయమని ,పి డి ఎస్ యు, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి బెజాడి కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ, పెంచిన విద్యార్థుల బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలని. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పి డి ఎస్ యు), ప్రగతిశీల యువజన సంఘం ( పివైఎల్ ) ల ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అనేక వాగ్దానాలు చేసి, నేటికి పట్టించు కోకుండా, కాల యాపన చేస్తూ, మోసగిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబాల నుంచి మారుమూల గ్రామల విద్యార్థులు కళాశాలలు ,పాఠశాలలకు రావడానికి ఉపయోగించే బస్సు పాస్ ల చార్జీలను పెంచి, పేద అట్టడుగు వర్గాల విద్యార్థులను , విద్యకు దూరం చేయడంలో జరుగుతున్న కుట్రలో భాగమే అని ఆక్షేపణ వ్యక్తం చేశారు.మహిళలకు. ఈ మహాలక్ష్మి పథకం బహుమతి అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వానికి, అట్టడుగు పేద విద్యార్థుల జీవన భవిష్యత్తు, కనబడడం లేదా అని మండిపడ్డారు.జాబ్ క్యాలెండర్ అంటూ ,అధికారంలో కి రాక ముందుకు హామీ ఇచ్చి , నేటి వరకు స్వతహాగా ఒక్క జాబ్ నోటిఫికేషన్ విడుదల చేయకుండా సీఎం ద్వంద నీతి విధితంఅవుతుంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూటికి నూరుపాళ్ళు కెసిఆర్ అడుగుజాడలలో నే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుస్తుందని ఆగ్రహం వ్యక్తం పరిచారు. నేటి వరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం అంటేనే, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విద్యార్థుల పైన ఉన్న చిత్తశుద్ధి విధితమవుతుంది అని, తెలంగాణ రాష్ట్ర ప్రజల దురదృష్టకరమన్నారు. తక్షణమే పెంచిన బస్సు పాస్ చార్జీలను తగ్గించి విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

# క్రీడలు ఆరోగ్యం తో పాటు ప్రభుత్వ ఉద్యోగాలు

### 110 మంది బాలబాలికలకు 41 రోజులపాటు క్రీడల్లో శిక్షణ

### వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో

### రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు



భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేనా న్యూస్, జూన్ 11: క్రీడలు మంచి ఆరోగ్యంతో పాటు, ప్రభుత్వ ఉద్యోగానికి అవకాశాలు లభిస్తాయని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు తెలిపారు. బుధవారం మండలంలోని అనాజిపురం గ్రామంలో వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడల్లో శిక్షణ పొందిన వారికి మంచి ఆరోగ్యం తో పాటు ప్రభుత్వం అందించే ఉద్యోగాల్లో 2 శాతం రిజర్వేషన్ అవకాశాలు ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . తెలంగాణ రాష్ట్ర యువజన , క్రీడల శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో ఖో -ఖో , వాలి బాల్, కబడ్డీ , రన్నింగ్ తదితర క్రీడలపై 8 నుంచి14 సంవత్సరాల వయస్సు గల సుమారు 110 మంది బాలబాలికలకు 41 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇచ్చారు. ఈ క్యాంపులో శిక్షణ పొందిన విద్యార్థులకు , క్రీడాకారులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రూరల్ ఎస్సై ఎం. అనిల్ కుమార్, వేసవి శిక్షణా శిబిరం ఇంచార్జీ పిట్టల అంజయ్య, గ్రామ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఏదునూరి మల్లేశం, జిల్లా ఖో-ఖో ఆర్గనైజర్ సెక్రెటరీ పల్లె రమేష్ రెడ్డి , బోల్లేపల్లి అశోక్, బాతుక అశోక్, పిట్టల శ్రీశైలం, సందీప్, సాయినాథ్, భార్గవి, వర్షిత, సోహెల్, గ్రామ యువతీయువకులు పాల్గొన్నారు.

# డిగ్రీ గిరిజన బాలికల ఆశ్రమ కళాశాల ను సద్వినియోగం చేసుకోండి

### నాణ్యమైన విద్య సకల సదుపాయాలు

### జనగామ జిల్లా కేంద్రంలో

### లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా

### అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 11.** సకల సదుపాయాలతో నాణ్యమైన విద్యను అందించే డిగ్రీ బాలికల గిరిజన ఆశ్రమ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్ కోరారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో జనగామ జిల్లా తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం తండాలలో తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ,ఇంటర్ పూర్తి చేసి డిగ్రీ కోసం చూస్తున్న గిరిజన యువతుల కోసం సువర్ణ అవకాశం, మొదటగా దోస్తులో రిజిస్ట్రేషన్ చేసుకుని ఇట్టి గురుకుల లో అప్లై చేసుకోవాలి అన్నారు.నాణ్యమైన అధ్యాపక బృందం , మెరుగైన వసతులతో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ గురుకుల లో చదివి మీయొక్క బంగారు భవిష్యత్తుని తీర్చిదిద్దుకోవాలని కోరారు.గత చరిత్రలో ప్రభుత్వ పాఠశాల ,కళాశాల చదివిన వాళ్ళు చరిత్ర సృష్టించారు, డబ్బులు లేవు అని పేదరికంతో బాధపడే విద్యార్థులకు ప్రవేట్ కళాశాలకు ధీటుగా క్వాలిఫై టీచర్స్ లతో నాణ్యమైన విద్యను అందిస్తున్నారు అని బీఎస్సీ ( ఎంపీసీఎస్ ), (ఎంపీసీ) ,( ఎం ఎస్ టి డి ఎస్),(బి జెడ్ సి),(ఎం జెడ్ సి ), బీకాం (కంప్యూటర్),(జనరల్), బి ఏ (హెచ్ ఈ పి) వివిధ కోర్సులు చదువుకునే అవకాశం కలదు అని వివరించారు. వీటితోపాటు, పీజీ ఎలిజిబిలిటీ కోచింగ్, విశాలమైన జిమ్, లైబ్రరీ, వీక్లీ టెస్ట్ గైడెన్స్ సెల్ ఆధునిక ప్రయోగశాలలో, విశాలవంతమైన భవనం కాబట్టి ఇట్టి అవకాశం గ్రామాల్లో ఉండే గిరిజన యువతులు సద్వినియోగం చేసుకోవాలి, అలాగే బిసి ఎస్సి మైనారిటీ ఇతర వర్గాలకు 25 శాతం సీట్లు కలవు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెగావత్ సేకరణ నాయక్, గిరిజన డిగ్రీ గురుకుల కళాశాల టీచర్స్ తదితరులు పాల్గొన్నారు,

# నేడు జిల్లాలో బాల కార్మికుల గుర్తింపుకు ప్రత్యేక తనిఖీలు

### జిల్లా మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల

### సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

### తుర్కపల్లి, బొమ్మలరామారం, చౌటుప్పల్

### మండలాలలో ప్రత్యేక నిఘా

### బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా

### వారం రోజుల పాటు జిల్లాలో ప్రత్యేక

### కార్యాచరణకు ప్రణాళిక సిద్ధం

### జిల్లా అధికారుల సమన్వయంతో బాల కార్మిక

### నిర్మూలనకు శుక్రవారం ర్యాలీలు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సైన న్యూస్ ,జూన్ 11 :** నేడు జిల్లాలో బాల కార్మికుల గుర్తింపుకు ప్రత్యేక తనిఖీలు సోదాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ భాస్కరరావు ఆదేశించారు. బుధవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా వారం రోజులపాటు యాక్షన్ ప్లాన్ ఏర్పాటు చేయడం జరిగింది బాల కార్మికులు అధికంగా ఇటికల తయారీ బట్టీలలో, కోళ్ల పారాలలో పనిచేస్తున్నారని ,బీహార్ ఒడిస్సా ప్రాంతాల నుంచి కార్మికులు అధికంగా వస్తూ ఉంటారు అని, వారితోపాటు బాల కార్మికులు వస్తూ ఉంటారని జిల్లాలోని తుర్కపల్లి ,బొమ్మలరామారం, చౌటుప్పల్ ప్రాంతాల్లో అధికంగా ఉంటున్నారని రేపు జూన్ 12 న స్పెషల్ డ్రైవ్ ను ఏర్పాటు చేసి పిల్లలను రిసీవ్ చేసి పిల్లలను పనిలో పెట్టుకున్న యజమానులపై కేసుల నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని తెలపడం జరిగింది అలాగే ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని, జూన్ 13 న ర్యాలీ నిర్వహించాలని అందులో అందరు జిల్లా అధికారులు పాల్గొనాలని తెలపడం జరిగింది మరియు చైల్డ్ హెల్ప్ లైన్ గురించి కరపత్రాలను ద్వార విస్తృత సమాచారం అవగాహన కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో జరపాలని.బాల కార్మికుల విషయంలో కార్మిక శాఖ ప్రత్యేక శ్రద్ధ చూపించాలని తెలిపారు. అలాగే వేరే రాష్ట్రాల నుంచి వచ్చి పరిశ్రమలలో ఉన్న ప్రాంతాల్లో నివసించే పిల్లలకు విద్య వసతి పై వర్క్ సైడ్ స్కూల్స్ విద్యాశాఖ వారు ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది అలాగే గ్రామీణ ప్రాంతాల్లో బాల్యవివాహాలు పోక్సో చట్టం. చైల్డ్ లేబర్ గురించి ప్రచారం చేయాలని తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు . జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ , సిడిపిఓ శైలజ ,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మొయిజుద్దీన్, ఇన్చార్జి డి సి పి ఓ కవిత, డిఎల్ఎఫ్ శంకర్ . జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది.స్కోప్ ఎన్జీవో సోమ నరసయ్య ఎన్జీవో ప్రతినిధులు డిసిపియు సిబ్బంది చైల్డ్ లైన్ సఖి సిబ్బంది పాల్గొన్నారు.

# బడుల్లో, అంగన్వాడీ కేంద్రాలలో, ఆరోగ్య కేంద్రాలలో శానిటేషన్ చేపట్టాలి

### మంచి విద్యా వైద్యాన్ని అందించాలి




**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన జూన్ :** నెల్లికుదురు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో జినుగు మరియన్న మండల ప్రత్యేక అధికారి/జిల్లా హార్టికల్చర్ & సెరికల్చర్ అధికారి వారు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ డి. బాలరాజు, తహసీల్దార్ నరేష్, మండల విద్యాధికారి రామ్ దాస్, మండల పంచాయతీ అధికారి బి. పద్మ, ప్రభుత్వ వైద్యురాలు డా. శారద, ప్రభుత్వ వెటెరినరీ డా. శ్రీనివాస్ మరియు మిషన్ భగీరథ మండల ఇంజనీర్ అరుణ్, కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్ సుమలత, అంగన్వాడీ మండల అధికారి విజయ లక్ష్మి, అన్ని శాఖల అధికార్లతో సమీక్ష సమావేశం నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న బడి బాట కార్యక్రమాలు విజయవంతం చేయాలని తెలిపినారు. అలాగే ముఖ్యంగా వైద్య శాఖ తరుపున వైద్య సిబ్బందిని మోహరించి అన్నిరకాలుగా సీసనల్ వ్యాదుల పై అవగాహన చేస్తూ మెరుగైన సేవలు నిరంతరం అందించాలని తెలిపారు.స్త్రీ శిశు సంక్షేమ శాఖ తరుపున అంగన్వాడీ కేంద్రాలను పటిష్టంగా నిర్వహించాలని పోషకాహార లోపాలు లేకుండా పిల్లలను శ్రద్ధగా చూడాలని తెలిపారు. విద్యా శాఖ తరుపున బడులు, అంగన్వాడీ కేంద్రాలు తిరిగి ప్రారంభ%శీ% అవుతున్నాయి కనుక బడులల్లో పారిశుద్ధ్య పనులు పిచ్చి మొక్కల తొలగింపు, తదితర పనులు ముమ్మరంగా చేసి తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వసతి గృహాలలో టాయిలెట్స్, వంట గదులు, స్టోర్ రూమ్ లు, పిల్లల నివాస గదులు, మొదలైనవి అన్నింటిలో అన్నిరకాలుగా పారిశుద్ధ్య పనులు చేపట్టి రెడీ చేయాలని తెలిపారు. పుస్తకాలు, యూనీఫార్మ్ దుస్తులు విద్యార్థులకు సక్రమంగా పంపిణీ చేయాలని తెలిపారు. నాణ్యతతో కూడిన విద్యను అందించాలి. వసతి గృహాలలో మెనూ పాటిస్తూ వేడి వేడి తాజా నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి. విద్యుత్ శాఖ తరుపున వంగిన స్తంభాలు, లూస్ లైన్స్ లేకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మిషన్ భగీరథ శాఖ తరుపున సక్రమంగా త్రాగు నీరు అందించాలని తెలిపారు.అన్ని శాఖలు సమన్వయంతో సీసన్ లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. అందరూ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు

# భూభారతి సదస్సును ఉపయోగించుకోండి

### గోపాలాపురం లో భూ భారతి సదస్సు పై

### ముందస్తు అవగాహన సదస్సు

### న్యాయవాది వాసం ఆనంద్ కుమార్

**కొత్తగూడ తెలంగాణ సేన :** కొత్తగూడ మండలం గోపాలాపురం గ్రామం లో పూనేం సందీప్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో భూ సమస్యలు భూభారతి చట్టం అమలు తీరు అనే అంశంపై వాసం ఆనంద్ కుమార్ న్యాయవాది హాజరై మాట్లాడుతూ గోపాలాపురం గ్రామానికి ఈ నెల 13 తారికు రెవెన్యూ అధికారులు భూ భారతి సదస్సు కోసం వస్తున్నారని ఈ గ్రామంలో అనేక భూ సమస్యలు కుప్పలు తెప్పలుగా పడి ఉన్నాయని, ఈ భూములు సాగు చేసుకుంటున్నారే తప్ప భూమి రికార్డులలో తమ పేర్లు నమోదు కాకపోవడం, పట్టా భూములు కాస్త అటవీ భూములుగా నమోదు కావడం తో ఆనాదిగా ప్రభుత్వం నుంచి వచ్చే రైతు భరోసా, రైతు బీమా, కిసాన్ యోజన ఇలాంటి లబ్ది ఈ రైతులకు చేరటం లేదన్నారు. ధరణి స్థానంలో భూభారతి 2025 చట్టాన్ని తీసుకువచ్చకా భూ సమస్యలన్నింటికీ పరిష్కారం వైపుగా రెవెన్యూ యంత్రాంగం ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాలు,గూడాలలోకి వస్తున్నారు కనుక ఈ సదస్సులలో పాల్గొని ధరఖాస్తులు రెవెన్యూ అధికారులకు ఇచ్చి భూ రికార్డులు సరి చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వం పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు అటవీ హక్కు పత్రాలు ఇవ్వటం జరిగింది ఈ వివరాలు అన్ని భూభారతి పోర్టల్ లో నమోదు చేసి హక్కు పత్రాలు కలిగిన గిరిజన రైతులందరికీ రైతు భరోసా ప్రభుత్వాలబ్ది చేకూరేలా రెవెన్యూ యంత్రాంగం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ దొర పూనేం రామస్వామి, పటేల్ తుర్స భద్రయ్య,గ్రామస్థులు చింత పాపయ్య, పూనేం లక్ష్మి నర్సు, తుర్స సుధాకర్, కోటేశం సాంబయ్య,సురేష్, ప్రసాద్, సమ్మక్క, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



# నేడు పోచంపల్లికి గవర్నర్ విష్ణు దేవ్ వర్మ

### ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 11.** : రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పోచంపల్లి పోచంపల్లి ని సందర్శించనున్నట్లు కలెక్టర్ హనుమంతరావు వెల్లడించారు. గురువారం ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చేనేత ఉత్పత్తి కేంద్రం పోచంపల్లి పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మండలం లోని టూరిజం పార్కు లో గవర్నర్ పర్యటన సందర్భంగా ఎలాంటి సంబంధిత అధికారులతో సమీక్షించారు. పోలీస్ , రెవెన్యూ శాఖ, చేనేత మరియు జౌళి శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, ఇ ఇ అర్ అండ్ బి , ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ, ఈ ఈ పంచాయతీ రాజ్, వైద్య శాఖ, ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, డీసీపీ అక్షాంక్ష్ యాదవ్, చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ ఏసిపి, ఏ.డి హ్యాండ్ లూమ్స్ ,పోలీస్ అధికారులు ,సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వరదరాజపూర్ లో నీటి కోసం మహిళల దర్నా

### అధికారుల హామీతో ధర్నా విరమించిన మహిళలు



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం వరదరాజపూర్ గ్రామంలో బుధవారం మహిళలు కాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ వరదరాజ్ పూర్ గ్రామంలో దాదాపు రెండు నెలలుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, వెంటనే అధికారులు స్పందించి గ్రామంలో నీటి సరఫరా పునరుద్ధరించాలని కోరారు, కాగా ఈ విషయం తెలుసుకున్న మండల ఎంపీడీవో, ఎంపీవో ప్రభుత్వ అధికారులు వరదరాజ పురం గ్రామానికి చేరుకొని, నీటి సమస్య వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు ధర్నా విరమించారు.

# తహసిల్దార్ కార్యాలయము తనిఖీలు చేసిన రాష్ట్ర మంత్రులు



### ములుగు జిల్లా ప్రతినిధి తెలంగాణ సేన.

గోవిందరావుపేట, తెలంగాణ సేన న్యూస్ : మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర మంత్రులు కార్యాలయంలోని రికార్డులను పరిశీలించాను.రెవెన్యూ సదస్సులు,భూ సమస్యల పరిష్కారంపై తహశీల్దార్, ఆర్డీవోను వివరాలు అడిగితెలుసుకున్నాను. ధరణి కంటే ముందు రికార్డులతో ఇప్పటి రికార్డులు పరిశీలించి బోగస్ పట్టాదారులను గుర్తించి వారి నుంచి రైతు బంధు రికవరీ చేయాలని అధికారులను ఆదేశించాను. ఎవరైనా వినకపోతే క్రిమినల్ కేసులు పెట్టాలని సూచించాను. భూ రికార్డులన్నీ పెద్దలు ఇచ్చిన ఆస్తి వాటిని కాపాడుకుంటూ డిజిటలైజ్ చేసుకోవాలని సూచించడం జరిగింది. చిన్న తప్పు జరిగినా అధికారులను సహించేది లేదని హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజలే ముఖ్యం అని గృహ నిర్మాణ శాఖ %డ% రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క ఎం.పి.బలరాం నాయక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణ కమిషన్, గ్రేటర్ ప్రధాన కార్యదర్శిగా టీ. జగన్ నియామకం



**బన్సీలాల్ పేట్, జూన్ 11 తెలంగాణ సేన :** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా న్యూబోయిగూడకు చెందిన తాటిపాముల జగన్ నియమితులయ్యారు. ఈ మేరకు కమిషన్ రాష్ట్ర అధ్యక్షుడు ముదిగంటి శ్రీకాంత్ రెడ్డి తమ కార్యాలయంలో బుధవారం జగన్ కు నియామక పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టి.జగన్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కోసం పాటుపడతానని, తనపై నమ్మకంతో గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
గురువారం 12-06 - 2025

## ఆయిల్ పామ్ గెలల సేకరణ కేంద్రాన్ని ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట తెలంగాణ సేన** : నేడు నర్సంపేట పట్టణంలో రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆయిల్ ఫామ్ గెలల సేకరణ కేంద్రాన్ని ప్రారంభించిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి జిల్లా కలెక్టర్ సత్య శారద, ఆర్డీవో ఉమారాణి , ఎమ్మార్వో రవిచంద్ర రెడ్డి నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ నర్సంపేట సొసైటీ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి రామ్ చరణ్ ఇండస్ట్రీస్ యాజమాన్యం, అధికారులు, రైతులు, పాల్గొన్నారు..

## గజ్వేల్ లో బాలాజీ న్యూరో హాస్పిటల్ ప్రారంభం




**తెలంగాణ సేన** : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పిడిచెడ్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ న్యూరో హాస్పిటల్ బుధవారం ఘనంగా ప్రారంభించారు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి బాలాజీ న్యూరో హాస్పిటల్ ప్రారంభం కార్యక్రమంలో పాల్గొని యాజమాన్యాలు అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా బాలాజీ న్యూరో హాస్పిటల్ డాక్టర్లు మాట్లాడుతూ, గజ్వేల్ మరియు పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో బాలాజీ హాస్పిటల్ ప్రారంభించడం జరిగిందని, అనుభవజ్ఞులైన డాక్టర్లతో నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ వర్ధన్ రెడ్డి, యాజమాన్యం లింగ కనక ప్రసాద్, యావగారి సంతోష్ రెడ్డి, కర్రె సాయిలు, గుర్రాల కృష్ణమూర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బాసరలో విస్తృతంగా వాహనాల తనిఖీ

### హెల్మెంట్ ధరించండి ప్రాణాలు కాపాడండి

### ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఆదేశాల మేరకు

### ఎస్సై .బి శ్రీనివాస్ ఆదేశాలు

**బాసర/జూన్ 21/తెలంగాణ సేన న్యూ స్ :** నిర్మల్ జిల్లా :- బాసర లో వాహనాలను తనిఖీ చేసి వాటికి సంబంధించిన పత్రాలను పరిశీలించిన ఏఎస్ఐ గంగాధర్ . ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వాహనానికి సంబంధించిన పత్రాలను వెంట ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ ఉంచుకోవాలని, ప్రతి వాహనదారుడు హెల్మెట్ ని తప్పక ధరించవలెనని అన్నారు. ముఖ్యంగా మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలను ఇవ్వరాదని, అనుకోని ప్రమాదాలు జరిగితే తల్లిదండ్రులే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని మిమ్మల్ని నమ్ముకొని మీ కుటుంబాలు ఉన్నాయని, ఎక్కువగా ప్రమాదాలు మద్యం మత్తులో జరుగుతున్నాయన్నారు. ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించకూడదని, ప్రతి వాహనానికి రిజిస్ట్రేషన్ నెంబర్ తప్పకుండా ఉండాలన్నారు. వాహనాలకు నెంబర్ ప్లేట్లేకుండా ప్రయాణించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ గగన్. రత్నాకాంత్. కానిస్టేబుల్స్. సంతోషి. సుమీర. వాహన తనిఖీలు నిర్వంచారు.

## ఉద్యమకారుల మరో ఉద్యమం

### మహిళా ఉద్యమకారుల నిరసన



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్:** తెలంగాణ ఉద్యమకారుల హక్కులు నెరవేరుస్తారా? గద్దె దిగుతారా? గన్ పార్క్ దగ్గర %ఖజీూజ% మహిళా విభాగం నిరసన, కార్యక్రమంలో ఉద్యమ మహిళా నేతలు, ఈ రోజు హైదరాబాదులోని గన్ పార్క్ ( అమరవీరుల స్తూపం) దగ్గర %ఖజీూజ% అనుబంధ ఉద్యమకారుల మహిళా వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, రెండు సంవత్సరాలు అవుతున్న రేవంత్ సర్కార్ ఉద్యమకారులను పట్టించుకోవడంలేదని, నల్ల జెండాలతో, నల్ల చీరలతో నిరసన కార్యక్రమాన్ని, ఆందోళనను నిర్వహించడం జరిగింది, ముందుగా అమరవీరులకు స్థూపం దగ్గర నివాళి అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది, ఉద్యమ కారుల మహిళా వేదిక కోతి మాధవరెడ్డి అధ్యక్షతన నిరసన కార్యక్రమం ప్రారంభమైంది, నిరసన కార్యక్రమం సందర్భంగా %ఖజీూజ% ఉద్యమకారుల మహిళా వేదిక రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బాకారం లావణ్య, వైస్ చైర్మన్ అంజలి కుమారి, సుజి లు మాట్లాడుతూ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఉద్యమకారులను ఆదుకుంటామని వాగ్దానం చేశాడు, ఉద్యమకారులకు సొసైటీని ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చాడు, రెండు సంవత్సరాలు గడుస్తున్న ఉద్యమకారుల హామీని బుట్ట దాఖలు చేశాడు, ఢిల్లీ కాంగ్రెస్ కి భజన చేయడం తప్ప తెలంగాణ ఉద్యమకారులను ఆయన పట్టించుకోవడం లేదు, మలి దశ అమరవీరుల త్యాగాలను ప్రభుత్వం వమ్ము చేస్తుంది, తెలంగాణ ఉద్యమకారులు కలలుగన్న రాష్ట్ర పాలన ఇది కాదు, 250 గజాల ఇంటి స్థలం, ఇంటికో ఉద్యోగం, ఉద్యమకారులకు హెల్త్ కార్డ్, కనీస గౌరవ వేతనం , బస్సు పాస్ లు ఇవ్వలేని చేతగాని ప్రభుత్వం దిగిపోవాలని వాళ్లు డిమాండ్ చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వ తీరును అమరవీరుల స్తూపం సాక్షిగా ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారుల మహిళా వేదిక నిరసన కార్యక్రమంలో సంఘీభావంగా యుజెఏసి నేతలు పాల్గొన్నారు, %ఖజీూజ% చైర్మన్ సుల్తాన్ యాదగిరి, టియుజెఏసి సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్ రామ్ రెడ్డి, రాష్ట్ర నేతలు బత్తుల సోమయ్య, తుల్జా రెడ్డి, జెసి క్రిస్టఫర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మహిళా ఉద్యమకారుల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమం, విజయవంతమైంది, అమరవీరుల నినాదాలతో , ప్రభుత్వాల తీరును ప్రశ్నిస్తూ, నినాదాలు చేశారు, తెలంగాణ ఉద్యమకారుల ఆశయాన్ని నెరవేర్చే దాకా తమ పోరాటం ఆగదని, రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమం లో ,లక్ష్మి, కాంతమ్మ, ఉల్లంగి పద్మ, కవిత, ఉమా, వెంకట్ లక్ష్మి, అరుణ, స్వారూప, కమల, సుచరిత, చంద్రకల తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కుసుమం.. కుసుమ జగదీశ్




**కొత్తగూడ తెలంగాణ సేన :** కొత్తగూడ :- తెలంగాణ ఉద్యమాల కుసుమం... కుసుమ జగదీశ్ అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు అన్నారు. బుధవారం మండల కేంద్రం లో ములుగు జిల్లా మాజీ జడ్పి చైర్మన్ కుసుమ జగదీశ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం ఉదృతమైన పోరాటాలు చేసాడని అన్నారు. కెసిఆర్ నాయకత్వం లో ప్రజాభివృద్ధి లో భాగం అయ్యాడని అన్నారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరే నాయకుడిని కోల్పోవడం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని అన్నారు కొత్తగూడ మండలానికి బీ ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ గా ఉన్నపుడు పంచాయితీ రాజ్, గిరిజన శాఖ ద్వారా వందల కోట్ల నిధులు మంజూరు చేయించి గిరిజన గ్రామాలకు అతర్గత బీ టీ రోడ్లు బ్రిడ్జ్, ముపై పడకల హాస్పటల్ మంజూరుకు గాను నిర్మాణాలకు జగదీష్ అన్న నే గత ప్రభుత్వంలో నివేదికలు పంపి మంజూరు చేయించారు పేద గిరిజనేరులపక్షపాతిగా ఉండేవాడని అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు బానోత్ సుగునా కిషన్, అజ్మీరా మంగమ్మ రవి, గుగలోత్ సురేశ్ నాయక్, మండల సీనియర్ నాయకులు, వాసం వెంకన్న,కాసార్ల సాంబయ్య, గుంటుక యకయ్యా, యాకూబ్ పాష, ఆవుల రమేష్, దారం వీరాస్వామి, తేజవత్ మురళి నాయక్,పిడబోయిన వీరస్వామి, బొయిని బాస?ర్,బండి శివ యాదవ్, లేంకలపల్లి శ్రీను యాదవ్, బొల్లు శ్రీను, తదితరులు పాల్గొన్నారు..

# రైతు నీటిగోస తీర్చిన మహానేతపై విచారణలా..?

### టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట తెలంగాణ సేన :** రాజకీయ కక్ష సాధింపు, వేధింపుల కోసమే కమిషన్ విచారణ..కెసిఆర్ పై అవినీతి కుట్రలు చేస్తున్న రేవంత్ సర్కార్ కు కాలం చెల్లింది..తెలంగాణ కరువును తీర్చిన జీవధార కాళేశ్వరం ప్రాజెక్ట్. తెలంగాణ జాతిపిత ఉద్యమ నేత కేసిఆర్ ని విచారణకు పిలవటం అంటే ఇది తెలంగాణకు చీకటి రోజు..కాళేశ్వరం తో కరువు నేలను సస్యశ్యామలం చేసిన గొప్ప నేత కేసిఆర్ పై విచారణ చేపట్టడం అంటే రేవంత్ రెడ్డి కక్ష సాధింపు వైఖరి స్పష్టంగా కనబడుతుంది..కాళేశ్వరం గురించి అవగాహన లేని దద్దమ్మలు కాంగ్రెస్ నేతలు..కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు త్రాగునీరు అందుతుంది. తెలంగాణను పచ్చని మాగాణంగా గా మార్చిన భగీరధుడు కేసీఆర్.. దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణను నిలిపింది కేసీఆర్. కెసిఆర్ పేరును మసకబార్చేందుకు రేవంత్ రెడ్డి విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు.. కానీ అది కుదరదని ఆయన తెలుసుకుంటే మంచిది.. రాజకీయ కక్ష సాధింపులు వేధింపులు లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నాడు.. తెలంగాణ ఉద్యమాన్ని, తర్వాత ప్రభుత్వాన్ని గొప్పగా నడిపిన వ్యక్తి కేసీఆర్.. స్వరాష్ట్ర సాధన, సాధించిన తెలంగాణలో ప్రజలకు సంక్షేమం అభివృద్ధి అందించి తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపిన నేత కేసిఆర్.. 60 ఏళ్లలో తెలంగాణను అరిగోసలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ బతుకు మార్చిన కేసీఆర్ గారి పై విచారణ కు పిలవడం అంటే ఇది నిజంగా హేయమైన చర్య.. ముమ్మాటికి కాళేశ్వరం తెలంగాణ జీవధారనే..యావత్ తెలంగాణ సమాజం, రైతన్నలు నేడు కేసీఆర్ కి మద్దతుగా నిలుస్తున్నారు.. తెలంగాణ దిశా దశను మార్చిన కేసీఆర్ గారిని, వారి స్థాయిని తగ్గించే కుట్ర జరుగుతుంది.. మీరు ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ గారి స్థాయి మరింత పెరుగుతుంది తప్ప తగ్గదుగాక తగ్గదు.. కమిషన్ ముందు వాస్తవాలను కేసీఆర్ గారు హరీష్ రావు గారు స్పష్టంగా తెలియజేశారు..- రేవంత్ సర్కార్కు కాలం చెల్లింది. ఆరు గ్యారంటీ లు అమలు చేయకుండా కక్షసాదింపు రాజకీయాలకు పాల్పడుతున్నాడు. ప్రజాక్షేత్రంలో రేవంత్ కు ప్రజలు బుద్ధి చెబుతారు..

# రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధికి విరాళం

### రూ:10,116 విరాళం చెక్కు ను సభ్యులు అందజేసిన...ప్రభు



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 11** బీగత ఐదు వందల సంవత్సరాల క్రితం నిర్మించిన శివాలయం శిథిలం కావడంతో జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామం పెద్దలు శ్రీ రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధి కమిటీ ని ఏర్పాటు చేసుకొని శిథిలమైన శివాలయాన్ని తొలగించి పునః ప్రారంభించడానికి ముందుకు వచ్చి దాతల సహాయంతో అభివృద్ధి చేయడంలో భాగంగా మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) జమ్మికుంట లోని తమ నివాసంలో బుధవారం రూ : 10,116 చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వ మతాల కలయికనే నా భారతదేశం అంటూ అన్ని కుల,మతాలను గౌరవిస్తూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని తమ గ్రామంలో శివాలయం పునః నిర్మాణం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ నిర్మాణం పూర్తయ్యే వరకు భాగస్వామ్యం అవుతానని దేవాలయ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు. మడిపల్లి స్వగ్రామంలో జన్మించిన అంబాల ప్రభాకర్ తమ గ్రామ అభివృద్ధి కి ఎంత చేసిన తక్కువనేనని అన్నారు. దేవాలయ అభివృద్ధికి తోడ్పడుతూ మడిపల్లి గ్రామం రుణం తీర్చుకుంటున్నానని అన్నారు.అదే మడిపల్లి గ్రామంలోనీ ప్రజలు, నాయకులు, ఉద్యోగ ఉపాధ్యా యులే, కాకుండా జమ్మికుంట పట్టణంలోని అధి కారులు , వ్యాపారులు, రాజకీయ నాయకులు దేవాలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులను అభినందించారు. అదే విధంగా జమ్మికుంట (కొత్తపల్లి)చెందిన మెకానిక్ రాంపల్లి మధు దేవాలయాల అభివృద్ధికి రూ: 10,116 విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు పోసిన సత్యనారాయణ, కస్తూరి రాములు, గుర్రాల మల్లారెడ్డి, పసరగొండ సదానందం, అనిల్ తదితలు పాల్గొన్నారు.

# వయస్సు మీద పడుతున్నా మెదడు యంగ్‌గా, యాక్టివ్‌గా ఉండాలంటే.. వీటిని తీసుకోవాలి..!



మన శరీరంలోని అన్ని భాగాలకు పోషకాలు ఏ విధంగా అయితే అవసరం అవుతాయో మన మెదడుకు కూడా పోషకాలు అవసరం అవుతాయి. చాలా మంది మెదడు ఆరోగ్యం గురించి అంతగా పట్టించుకోరు. కానీ మనం యాక్టివ్‌గా ఉండాలన్నా, చురుగ్గా పనిచేయాలన్నా, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరగాలన్నా మెదడు ఆరోగ్యంగా ఉండడం తప్పనిసరి. అందుకు గాను మనం మెదడుకు అవసరం అయ్యే పోషకాలు ఉన్న ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. మెదడు ఆరోగ్యాన్ని రక్షించడంలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎంతగానో దోహదం చేస్తాయి. ఇవి మెదడు కణాలకు బిల్డింగ్ బ్లాక్స్ మాదిరిగా పనిచేస్తాయి. జ్ఞాపకశక్తి, నేర్చుకోవడం, ఇతర మెదడు క్రియలకు ఈ పోషకాలు అవసరం అవుతాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి మెదడు వాపులకు గురి కాకుండా రక్షిస్తాయి.

**ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు..**

ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు మనకు ఎక్కువగా చేపలు, సముద్రపు ఆహారం, బాదంపప్పు, పిస్తా, వాల్ నట్స్, గుమ్మడి కాయ విత్తనాలు, అవిసె గింజలు, చియా సీడ్స్, అవకాడో వంటి వాటిల్లో లభిస్తాయి. వీటిని తింటుంటే మెదడును ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. మెదడు ఆరోగ్యంగా ఉండాలంటే విటమిన్లు సి, ఇలతోపాటు ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్ కూడా అవసరమే. ఇవి మెదడు కణాలు ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా రక్షిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ వల్ల జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో మెదడు ఆరోగ్యంగా, సురక్షితంగా ఉంటుంది. మెదడు ఆరోగ్యానికి విటమిన్లు బి9, బి6, బి12 ఎంతగానో దోహదం చేస్తాయి. ఇవి మెదడుకు కావల్సిన శక్తిని అందజేస్తాయి. న్యూరోట్రాన్స్‌మిటర్లకు కావల్సిన శక్తిని విడుదల చేస్తాయి. దీంతో మనం ఎల్లప్పుడూ హ్యాపీ మూడ్‌లో ఉంటాం. ఏ అంశంపైనైనా ఏకాగ్రత పెట్టగలుగుతాం. అలాగే జ్ఞాపకశక్తి సైతం పెరుగుతుంది.

**ఇతర పోషకాలు..**

మెదడు ఆరోగ్యంగా ఉండేందుకు గాను కోలిన్ అనే పోషక పదార్థం కూడా ఎంతగానో అవసరం అవుతుంది. ఇది అసిటైల్ కోలిన్ అనే న్యూరోట్రాన్స్ మిటర్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీని వల్ల జ్ఞాపకశక్తి పెరగడమే కాదు, ఏ విషయాన్ని అయినా సరే సులభంగా నేర్చుకోగలుగుతారు. మెదడు కణాలను రక్షించడంలో, న్యూరోట్రాన్స్‌మిటర్లను నియంత్రించడంలో, నాడులను ఉత్తేజంగా చేయడంలో మెగ్నిషియం కూడా మనకు దోహదం చేస్తుంది. ఇది జ్ఞాపకశక్తిని పెంచేందుకు, నేర్చుకునే శక్తిని పెంపొందించేందుకు సహాయం చేస్తుంది. జింక్, ఐరన్, సంక్లిష్టమైన కార్బొహైడ్రేట్లు, ప్రోటీన్లు కూడా మన మెదడు ఆరోగ్యానికి అవసరమే. ఇవి మెదడు కణాలు ఆరోగ్యంగా ఉండేందుకు, అప్రమత్తత పెరిగేందుకు, చురుగ్గా ఉండేందుకు సహాయం చేస్తాయి.

**ఈ ఆహారాలను తీసుకోవాలి..**

ఇక మెదడు ఆరోగ్యంగా ఉండాలంటే వారంలో కనీసం 2 లేదా 3 సార్లు చేపలను తింటుండాలి. వీటితో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి. అలాగే బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్ బెర్రీలు, బ్లాక్ బెర్రీలను కూడా తినాలి. ఇవి మన మెదడుకు కావల్సిన యాంటీ ఆక్సిడెంట్లతోపాటు ఫ్లేవనాయిడ్స్ అందేలా చేస్తాయి. ఆకుపచ్చని కూరగాయలు, ఆకుకూరలను తినడం వల్ల విటమిన్ కె, లుటీన్, ఫోలేట్, బీటా కెరోటిన్, ఇతర యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చు. ఇవి మెదడును ఆరోగ్యంగా ఉంచుతాయి. వాల్ నట్స్, బాదంపప్పు, గుమ్మడి విత్తనాలు, అవిసె గింజలు, చియా సీడ్స్‌ను తింటుంటే విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు, జింక్, మెగ్నిషియం కూడా లభిస్తాయి. అదేవిధంగా ఓట్స్, బ్రౌన్ రైస్, కినోవా, వీట్ బ్రెడ్, పాస్తా, కోడిగుడ్లు, పసుపు, అవకాడో, డార్క్ చాకొలెట్లు, కాఫీ, గ్రీన్ టీ వంటి ఆహారాలను కూడా తీసుకుంటుండాలి. ఇవన్నీ మెదడును ఆరోగ్యంగా ఉంచేందుకు ఎంతగానో దోహదం చేస్తాయి.ద.

# వయసు పెరిగినా కంటి చూపు తగ్గకుండా ఉండాలా.. ఈ చిట్కాలు పాటించండి



వయసు పెరిగే కొద్దీ మన కంటి చూపు మందగిస్తుంటుంది. ముఖ్యంగా సమీప వస్తువులు స్పష్టంగా కనపడకపోవడం, కంటి శుక్లం , రెటీనా మధ్య భాగం దెబ్బతినడం వంటివి సాధారణంగా వృద్ధాప్యంలో వచ్చే సమస్యలు. ఇంకా మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులు కూడా కంటి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అయితే, కొన్ని అలవాట్లు పాటిస్తే వృద్ధాప్యం వచ్చినా కంటి చూపును కాపాడుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**పోషకాల ఆహారం**

విటమిన్ A, C, E, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, అలాగే పోషకాలు ఉన్న ఆహారాలు కంటికి చాలా ఉపయోగపడతాయి. ఈ పోషకాలు ఆక్సిడేషన్ (శరీరంలో హాని కలిగించే ప్రాసెస్)ను తగ్గించి, రెటీనా ఆరోగ్యాన్ని కాపాడతాయి. అందుకే ఆకుకూరలు, చేపలు, క్యారెట్, గింజలు ఎక్కువగా తినడం మంచిది.

**నీరుజి**

తగినంత నీరు తాగితే కళ్ళు తేమగా ఉంటాయి. ఇది డ్రై ఐ సిండ్రోమ్ (కళ్ళు ఎండిపోయి అసౌకర్యం కలిగించటం)ను తగ్గిస్తుంది. ఇది వృద్ధాప్యంలో చాలా సాధారణం. కాబట్టి, ఎక్కువగా నీరు తాగుతూ ఆరోగ్యంగా ఉండండి.

**స్క్రీన్ ఎక్కువగా చూడకండి**

కంప్యూటర్, ఫోన్ స్క్రీన్ ఎక్కువగా చూస్తే కళ్ళు అలసిపోతాయి. అందుకే 20-20-20 నియమం పాటించండి. అంటే ప్రతి 20 నిమిషాలకి 20 అడుగుల దూరంలో ఉన్న దేనినైనా 20 సెకన్ల పాటు చూడండి. ఇది కంటి ఒత్తిడిని తగ్గిస్తుంది.

వ్యాధులను నియంత్రించండి

మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులను నియంత్రించండి. ఈ వ్యాధులు కంటి రక్తనాళాలకు హాని కలిగించి చూపు కోల్పోవడానికి కారణం అవుతాయి. కాబట్టి మీ చక్కెర, రక్తపోటును తరచూ తనిఖీ చేయించుకుని డాక్టర్ చెప్పిన మందులు సరిగా తీసుకోండి.

**సరైన వెలుతురు**

పుస్తకం చదవడం, పని చేయడం వంటి వాటికి తగినంత వెలుతురు ఉండాలి. తక్కువ వెలుతురులో పని చేస్తే కళ్ళ మీద ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి, వెలుతురు ఉన్న ప్లేస్‌లో పని చేయండి.

**వ్యాయామం చేయండి**

శరీరం ఆరోగ్యంగా ఉండటం కంటి ఆరోగ్యానికి కూడా మంచిది. అలాగే కంటికి సంబంధించిన కొన్ని ప్రత్యేక వ్యాయామాలు కూడా చేయడం వల్ల కంటి శక్తి మెరుగుపడుతుంది. మొత్తానికి, ఈ అలవాట్లు పాటిస్తే వయసు పెరిగినా మీ కంటి చూపును దెబ్బతీయకుండా రక్షించుకోవచ్చు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

గురువారం 12 - 06 - 2025

## జాయ సేనాపతి.. చారిత్రక కాల్పనిక నవల



కాకతీయ రాజధానిలో తిరుగుబాటు! సూత్రధారి మురారిదేవుడు!! తను ఎప్పుడూ చూడనిది, విననిది ఈ ముదిమి వయసులో చూస్తున్నాడు జాయసేనాపతి. తన బొందిలో ప్రాణం ఉండగా గణపతిదేవుని మాటకు ఎదురు ఎవ్వరు చెప్పినా బతకనివ్వనని తీర్మానించుకున్నాడు. పౌరులందరినీ ఏకం చేసి.. రాతికోట మహాద్వారం వద్దకు చేరుకున్నాడు. అక్కడున్న మురారిదేవుడు.. జాయసేనాపతిని, ఆయన వెంట ఉన్న పౌరసైన్యాన్ని చూసి తత్తరపడ్డాడు. రెండు చేతులతో కరవాలాన్ని గట్టిగా బిగించి పట్టుకున్నాడు జాయసేనాపతి. 'కాకతీయ సామ్రాజ్యంలో పుట్టిన కలుపుమొక్కను తొలగించాల్సిందే!' జీవితంలో తొలిసారి తనవారిపై.. తను ఎత్తుకుపెంచిన మేనల్లుడిపై కత్తి దూయక తప్పలేదు జాయసేనాపతికి. జాయప, మురారి.. ఇద్దరూ కత్తులతో తలపడ్డారు. ద్వారం లోపల జాయపుడు మురారితో యుద్ధం.. ద్వారం బయట రుద్రమ, మురారి సేనానులతో యుద్ధం. ప్రజలు నిబిడాశ్చర్యంతో మేనమామ, మేనల్లుళ్ల యుద్ధాన్ని చూస్తున్నారు. నాట్యకళ, యుద్ధకళ సమపాళ్లలో రంగరించిన డబ్బు ఐదేళ్ల జాయసేనాపతి మహా కౌశలం.. దుర్మార్గమూ, అర్హతలేని సింహాసనం కోసం అర్రులు చాస్తున్న కుటిలత్వమూ కలబోసిన మురారి కౌశలం ముందు గెలవలేకపోతోంది. హరిహరుణ్ని చంపిన ఉద్రేకంలో ఉన్న పురజనులు ఉద్వేగంతో మామ అల్లుళ్ల యుద్ధాన్ని ఉత్కంఠతో చూస్తున్నారు. అవతల రుద్రమ యుద్ధం.. ఇవతల జాయసేనాపతి యుద్ధం.. న్యాయంకోసం.. నీతి కోసం.. కాకతీయ సామ్రాజ్యం కోసం. పోరాడుతున్న వృద్ధ సింహం జాయసేనాపతి.. యువ దుర్మార్గం మురారిదేవుని ముందు నిలబడలేకున్నాడు. అంతా గమనిస్తున్న ప్రజలు అరిచారు. "జాయసేనాపతి.. రక్షించు.. కాకతీయ సామ్రాజ్యాన్ని రక్షించు!" "రుద్రమదేవిని రక్షించు.." "గణపతిదేవుణ్ని రక్షించు.." "కాకతీయ సామ్రాజ్యాన్ని రక్షించు" "ఆంధ్ర సామ్రాజ్యాన్ని రక్షించు" "తెలుగు సామ్రాజ్యాన్ని రక్షించు" మళ్లీ మళ్లీ అదే హెూరు.. అదే పిలుపు.. ముక్తకంఠంతో.. దిక్కులు పిక్కటిల్లేలా.. ప్రజల నినాదాలు ఇస్తున్న శక్తితో ఓపిక తెచ్చుకుని వేగంగా కత్తి తిప్పుతున్నాడు జాయసేనాపతి. అప్పటికే తన కరవాలంతో ఆయన మీదికి దగ్గరగా వచ్చాడు మురారి. జాయపునికి శక్తి సరిపోవడం లేదు. పైచేయి సాధిస్తున్నాడు మురారి.. ఏదైనా చేయాలి.. హరహర మహాదేవ.. నటరాజా.. కరుణించు! హఠాత్తుగా ఏదో కొత్త శక్తి ఆవహించినట్లు చటుక్కున నడికట్టులో ఉన్న చురికను మరోచేతితో తీసి.. లిప్తపాటులో మురారి గుండెల్లో పొడిచాడు జాయపుడు. చివ్వున పొంగుతోంది రక్తం. మురారితోపాటు రక్తసిక్తం అయిపోతోంది జాయపుని శరీరం. ఏదో అయిపోతోందని.. ప్రాణాలు తనను వదలిపోతున్నట్లు గుర్తించాడు మురారి. గజగజ వణుకుతున్న చేతులను ఓపిక కూడదీసుకుని రెండు చేతులతో ఖడ్గం పట్టి ఎత్తి జాయసేనాపతి మీదికి ప్రహారం చేశాడు. అది తగలకముందే తప్పుకొని కరవాలంతో లాఘవంగా మురారి డొక్కలో గుచ్చాడు జాయపుడు. గుండెలోంచి, కడుపులోంచి ఉవ్వెత్తున రక్తం ఉబుకుతుంటే.. మురారి శరీరం నిలబడలేక తూలి, వణుకుతూ కూలిపోయింది. రెండు మూడు లిప్తలు గిలగిల కొట్టుకుని అచేతనమయ్యింది. పౌరులు వేగంగాపోయి కోట ప్రధాన ద్వారం తీశారు. పూర్తి రక్తసిక్తమైన శరీరంతో తడిసి కరవాలం పట్టి నిలబడి ఉంది రుద్రమదేవి! చుట్టూ పది పదిహేను శవాలు!! మహాద్వారం అవతల రుద్రమ.. ఇవతల జాయసేనాపతి!! శత్రువుల రక్తంతో తడిసి రొప్పుతున్న శరీరాలు.. ఒకరినొకరు చూసుకుని విజయచిహ్నంగా కత్తులు ఎత్తి పట్టారు. జనులు జయజయధ్వానాలు చేశారు. జనం ప్రవాహంలా పరుగుపరుగున వస్తున్నారు. కొందరు పిడికిళ్లు పట్టి రుద్రమదేవి వైపుగా పోతూ జయజయధ్వానాలు చేస్తున్నారు. ఆంధ్రనగరి సింహద్వారం వద్ద పిడికిళ్లు గాలితో ఎగసిపడుతుండగా.. కాకతీయ ప్రజానీకపు సింహనాదాలు మారుమోగుతున్నాయి. "కాకతీయ సామ్రాజ్యానికి.. జై..' "తెలుగు రాజ్యానికి.. జయ జయ.." "ఆంధ్ర నగరి.. జయ జయ జయ" అప్పటికి యుద్ధావేశం కొంత తగ్గింది. కాళ్ల వద్ద కింద పడి ఉన్న ముద్దుల మేనల్లుడి పార్థివ శరీరం చూడలేక కళ్లు మూసుకున్నాడు. మురారి ఊపిరి తీసిన చురకత్తిని బుగ్గకు ఆనించుకుని తలవొంచుకుని గుండెలు పగిలేలా ఏడుస్తున్నాడు మేనమామ జాయచోడ మహారాజు. రుద్రమదేవి పరుగున వచ్చి వచ్చి కత్తి పారవేసి జాయసేనాపతి కాళ్లపై పడిపోయింది రొప్పుతూ. ఆమె కన్నీరు ఆయన పాదాలను తడుపుతున్నాయి. "కాకతీయ యోధుడివి నువ్వే మామా.. నేను కాదు.. నువ్వే!!" గుండెలు పగిలేలా పెద్దపెట్టున ఏడుస్తున్నారు ఇద్దరూ.. వారితో గొంతు కలిపి ఏడుస్తోంది అనుమకొండ!! నిశ్శబ్దంగా ఉంది అంతఃపురం. విశాలమైన మందిరాలు విషాదంగా.. చెప్పలేని బాధ అంతటా వ్యాపించినట్లు.. లోలోపలి బడబాగ్ని ఏదో పెటిల్లున పగిలినట్లు.. వ్యాకులిత అంతరంగం కల్లోలితమవుతూ తల్లడిల్లిపోతున్నట్లు.. వేల శవాలు కాలుతున్న శ్మశానమేదో లోలోపల మండుతున్నట్లు.. మెల్లగా నిశ్శబ్దంగా లోపలికి వచ్చాడు జాయసేనాపతి. శరీరమంతా రక్తసిక్తం. చెయ్యరానిది చేసినట్లు.. రక్తంతో తడిసిన చేతులు, వేళ్లు వణుకుతున్నాయి. కాళ్లు స్వాధీనంలో లేవు. అయినా బలవంతంగా నడిచివచ్చినట్లు నిస్సత్తువుగా కూలబడి తల్పం వైపు చూశాడు. కుడ్యానికి శరీరాన్ని ఆనించి శూన్యంలోకి చూస్తూ గణపతిదేవుడు. నిశ్శబ్దంగా పడుకుని ఊర్ధ్వముఖంగా చూస్తోన్న నారాంబ.. ఒక్కొక్క మాటే కూడబలుక్కుంటూ ఊపిరితో కలగలిసిన అక్క నారాంబ మాటలు.. "రా జాయా! అక్కడే ఆగిపోయావేం తమ్ముడా.. నా కొడుక్కి ఎవ్వరూ శిక్ష వెయ్యకూడదని.. వేస్తే నువ్వే వెయ్యి అన్నాను. నాకు గుర్తుంది జాయా.. గుర్తుంది. 'అక్కా! నీ ఆజ్ఞను పాటించి నీ కొడుక్కి శిక్షవేశాను అక్కా!' అని చెప్పడానికి వచ్చావేమో జాయా.. ఆ శిక్ష నాకు తెలిసింది. నాకు.. తెలి.." నారాంబ ఆఖరివాక్యం పూర్తవ్వలేదు. పూర్తి నిశ్శబ్దం. భర్త గణపతిదేవుడు, తమ్ముడు జాయసేనాపతి.. ఇద్దరూ కదలలేదు. తల్పం వంక తలతిప్పి చూడలేదు. ఎవరికి వారు కుమిలికుమిలి ఏడుస్తున్న శబ్దం.. వారిద్దరికీ తప్ప మరొకరికి వినిపించడం లేదు. అన్నిటికంటే కాలం గొప్పది. దానికి విజయాలు అపజయాలు ఒక్కటే.. అన్నిటికీ మరపు అనే మందు పూసి ఊరడిస్తుంది. మురారి చేసిన రాజ్యద్రోహం, తన చేతులతో ఎత్తుకుని పెంచిన తన మేనల్లుడిని కాకతీయ రాజ్యం కోసం స్వహస్తాలతో ఆంధ్రనగరి ప్రధానద్వారం వద్ద పొడిచి చంపిన జాయసేనాపతి మహెూన్నత త్యాగం.. చివరికి.. కేతకిపురం వద్ద తనపై దాడి చేసిన దుండగులతో పోరాడుతూ వచ్చి అనుమకొండ కోట మహాద్వారం బయట రాణి రుద్రమ మట్టుపెట్టడం.. గర్భశోకంతో నారాంబ మరణం.. అన్నీ కాలం రెక్కల కింద ముడుచుకుంటున్న వేళ.. రుద్రమదేవికి అధికారికంగా పట్టాభిషేకం నిర్వహించాలని గణపతిదేవుడు నిర్ణయించాడు. ఈసారి కూడా రుద్రమ అంగీకరించలేదు. "ఇంతకాలం నేను సింహాసనంపై కూర్చునే యుద్ధాలు చెయ్యలేదు. పరిపాలన చెయ్యలేదు. ఇప్పుడు మాత్రం సింహాసనం అవసరమా తండ్రీ.." "నిజమే బిడ్డా! స్పష్టమైన నిర్ణయం తీసుకోలేని మా అశక్తతను ఆ రుద్రదేవుడు కోపగించుకున్నాడేమో. ఇన్ని ఘోరాలు మేము బతికి ఉండగానే చూశాం తల్లీ. చాలమ్మా.. ఇక చాలు. ఈ ఘోరాలు ఇక చాలు!" అంతకుమించి ఏమీ అనలేక పోయాడు. వారసత్వ పోరులో మురారిదేవుడు మరణించడం తెలిసి తీవ్రంగా బాధపడ్డవాడు దేవగిరి మహాదేవుడు! కాకతీయ సామ్రాజ్య నాశనాన్ని నరనరానా కోరుకునే ఆగర్భశత్రువు దేవగిరి మహాదేవుడు! ముత్తుకూరు యుద్ధంలో గెలిచినా కూడా రాణిరుద్రమ బతికే ఉండటం.. తమ విజయానికి సహకరించిన ప్రాణమిత్రుడు మురారిదేవుడు మరణించడం.. మహాదేవుడు భరించలేకపోతున్నాడు. ఏది ఏమైనా ఆమెను తుదముట్టించాలని.. కాకతీయ రాజధాని అనుమకొండపై దండెత్తి వస్తున్నాడు. కనీస సంధివిగ్రహి మర్యాదలను కూడా తోసిరాజని మహాసైనిక పారావారంతో బయలుదేరాడు. అనుమకొండ కోటపైకి సరాసరి దాడి చేయడానికి కదలి వస్తున్నాడు. వేగులు చెప్పిన సమాచారంతో రాణి రుద్రమ కూడా అందుకు సంతోషించింది. "రా.. రా.. నీ చావు ఇక్కడ నా కోటలో ఉంది!" "సింహాసనం అధిష్టించినా లేకున్నా నువ్వే కాకతీయ సామ్రాజ్ఞివి. మా వారసురాలివి. ఆంధ్రప్రజల ధన మాన ప్రాణాలను కాపాడాల్సిన మహానేతవు, యుద్ధయోధవు నువ్వే. ఏం చేస్తావో చెయ్యి. ఇంతకాలం మనం వెళ్లి యుద్ధం చేశాం. ఇప్పుడు మనం బలహీనపడ్డామని, ఆడది పాలిస్తున్నదని, చులకనగా భావిస్తూ మనపైకే దండెత్తి వస్తున్నాడు ఆగర్భశత్రువు దేవగిరి రాజ్యపు ప్రస్తుత పాలకుడు మహాదేవుడు. ఏం చేస్తావో చెయ్యి. నిన్ను నువ్వు నిరూపించుకో! పోరాడు. చరిత్రలో నీకొక స్థానాన్ని సృష్టించుకో.." తల్పానికే పరిమితమైన చక్రవర్తి గణపతిదేవుడు కలిగించిన ఉద్వేగం రాణిరుద్రమలో ఉద్రేకమయ్యింది. తన ముఖ్య అనుచరులతో మంతనాలు జరిపింది. తదితర మహాయోధులు. స్కంధావారం నిర్మించి యుద్ధస్తంభం పాతి తాంబూలాలు ఇచ్చిపుచ్చుకుని ధర్మయుద్ధం చేయడం వేరు, స్థల దుర్గాలైన రాజధానులపై దాడిచేయడం వేరు. ఎలాంటి చర్చలు లేకుండా వచ్చి పడుతున్నాడు మహాదేవుడు. సేనానులకు, సాహిణులకు, మందడిలకు వారివారి స్థానాలను చెప్పింది. చతురంగ బలగాలతో దళాలను నిర్మించింది. ప్రజలను సమాయత్తపరచింది. అంచె దళాలను హెచ్చరించింది. కోట ద్వారాలు ఎప్పుడు మూసివేయాలో, ఎప్పుడు తెరవాలో ప్రణాళిక రచించింది. నిర్మాణంలో ఉన్న సౌకర్యాలనన్నింటినీ ఎలా ఉపయోగించుకోవాలో నగర దండనాయకులతో చర్చించి తగిన ఏర్పాట్లు చేసింది. ఆంధ్రనగరి ఓరుగల్లు నగరం ప్రణాళిక ప్రకారం నిర్మించిన మహానగరం. మూడు తరాలుగా నిర్మిస్తోన్న మహాసృష్టి. మొత్తంగా ఏడుకోటలతో బలిష్టమై దుర్భేద్యమైనది. ఇటుకకోట, కంపకోట, కంచుకోట, ఇనుపకోట, మట్టికోట, గవని కోట, రాతికోట అనే ఈ ఏడుకోటల మధ్యలో సమాజం ఉంటుంది. కోట అంటే ప్రాకారం. ప్రతి ప్రాకారం దాదాపు పది గవ్యూతుల ఆవృత్తంలో ఉంటుంది. బయటి ప్రాకారం మట్టికోట అయితే.. లోపల చివరి ప్రాకారం రాతికోట. ప్రతి ప్రాకారానికి నాలుగు ద్వారాలు, డబ్బు రెండు బురుజులు ఉన్నాయి. బురుజులపై ప్రత్యేక సైనికదళం. ఒంటరులు అంటారు వాళ్లను. ఒంటరిగా పోరాడటంలో వారు నిష్ణాతులు. అన్నిరకాల ఆయుధాలనూ ఉపయోగించగలరు. మొత్తం అన్ని ప్రాకారాలు అభేద్యమైన రక్షణ వ్యవస్థలతో ఉన్నాయి. ప్రతి కోటకు బయటవైపు అగడ్త ఉంటుంది. దానిలో ఉన్న మొసళ్లు నాలుగడుగులు ఎగిరి.. మొత్తం మనిషిని పట్టి మింగివేయగలవు. వాటిని దాటి ప్రాకారం ఎక్కడం కలలో కూడా సాధ్యం కాదు. లోపలివైపు మెట్లు ఉంటాయి. వాటి వెంట వేడినీళ్లు మరిగించే ఏర్పాట్లున్నాయి. ఆ నీటిని పట్టి శత్రువులపై పోయగల వసతులున్నాయి. అత్యంత కట్టుదిట్టమైన ఏడు ప్రాకారాలు దాటి మహారాజును పట్టి బంధించడం దేవతలరాజు ఇంద్రుడి తరం కూడా కాదు. ఎవడైనా శత్రువులాంటి వాడు లోపలికి ప్రవేశిస్తే గందరగోళమై కుక్కచావు చావడం తప్పదు. ఊహించినట్లుగానే మహా సైన్యంతో ఉప్పెనలా అనుమకొండ పొలిమేరకు చేరాడు మహాదేవుడు.

## జల్ జో న హెూతా తో ఏ జగ్ జాతా జల్



రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని రేవంత్‌రెడ్డి సర్కారు కొలువుదీరాక కాళేశ్వరం ప్రాజెక్టుకు మకిలిపట్టింది. ఆ ప్రభుత్వం కక్షపూరితంగా ప్రాజెక్టును పండబెట్టడంతో పంటలన్నీ ఎండిపోయాయి. తత్ఫలితంగా ఈ ఏడాది సాగు విస్తీర్ణం భారీగా పడిపోయింది. పంటలు ఎండిపోయి తెలంగాణ తల్లి తల్లడిల్లుతున్నది. అన్నపూర్ణగా వెలుగొందిన రాష్ట్రం కాస్త రైతన్న కన్నీటితో, ఆకలితో అల్లాడే దుస్థితికి చేరుకున్నది. కేసీఆర్ పేరును చెరిపివేయాలనే కుట్రలో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్నది. పానీకి హర్ ఏక్ బూంద్ దేతీహై జిందగాని జల్ జో నహెూతా తో ఏ జగ్ జాతా జల్'అంటే ప్రతీ నీటి చుక్క మనకు జీవితాన్నిస్తుంది. జలం లేకపోతే జగం ఎండిపోతది, మండిపోతది' అని దీనర్థం. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన గోదావరి గురించి పెద్దాయన సుందిల్ల రాజన్న రాసిన ఓ పాట గుర్తువస్తున్నది. 'పుష్కరాలకొకసారి నీ వొడిలో స్నానమాడి పసివాన్ననుకుంటా తల్లి, జలాశయాలకు నిలయం జలచరాసుల సహవాసం పశువులు పక్షులకే కాదు జీవకోటికాధారం పుడమిని తరియింపజేసి పుష్కలంగ పారుతల్లి గోదారమ్మ ఓ గోదారమ్మ..' జీవనది పుష్కలంగా పారుతూ బంగాళాఖాతంలో కలిసి వృథా కాకుండా ప్రతీ బొట్టును ఒడిసిపట్టుకొనే దృఢసంకల్పమే ఈ పాజెక్ట్. కానీ, పుడమి ఏం పాపం జేసిందని నిర్దాక్షిణ్యంగా చుక్క చుక్క ఒడిసిపట్టుకున్న నీటిని వదిలేసిండు రేవంత్‌రెడ్డి. సహజమైన సర్వకోటి జీవరాశికి ఆధారమైన జలసంపదను నాశనం జేశాడు రేవంత్ రెడ్డి. అదీ కేసీఆర్ ఆనవాళ్లు ఉన్నాయనే గదా. రేవంత్ ప్రభుత్వానికి చేతనైతే ప్రజాపాలనలో ప్రజల యోగక్షేమాలే పరమావధి అయినప్పుడు నీళ్లిచ్చి నిరూపించుకోవచ్చు గదా ఈ రేవంత్. రైతుల ఆత్మహత్యలను ఆపాలని, ప్రజాసంక్షేమం కోసం చారిత్రక నిర్ణయంతో కేసీఆర్ నీరిచ్చారు. మరి రేవంత్ ప్రభుత్వమేం జేసింది? వ్యక్తిగత, రాజకీయ కక్ష కోసం నిండు గోదావరినే ఎండబెట్టింది కదా. దానిపై సవాలక్ష అభియోగాలు మోపుతుంది గదా. బహుళార్థ సాధక ప్రాజెక్టుల నిర్మాణాల్లో ఆటంకాలు, అవరోధాలు, విధివంచితాలు, కష్టనష్టాలు అనివార్యంగా సంభవిస్తాయనేది చరిత్ర ఎరిగిన సత్యం. గత ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయాలను గాని, నిర్మించిన ఏ ప్రాజెక్టులను గాని పరిరక్షించి అనునిత్యం ప్రజలకు ఉపయోగంలో ఉంచే బాధ్యత ప్రస్తుత ప్రభుత్వానిదే. కానీ, ఈ ప్రభుత్వం అలా చేయడం లేదు. ఇది పేరుకే ప్రజాపాలన. నిజానికి అప్రజాపాలనే గాని ఇంకోటికాదు. ఓ దిక్కు పక్కరాష్ట్ర ముఖ్యమంత్రి గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల గోదావరి జలాలను మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారు. అందుకోసం 150 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో బొల్లపల్లి వద్ద ఒక భారీ కృత్రిమ బరాజ్‌ను నిర్మించడానికి ప్రతిపాదించారు. రూ.80 వేల కోట్ల ఖర్చుతో కూడుకున్న ఈ ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం అందించాలని చంద్రబాబు కోరిన వెంటనే మోదీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు వార్తలు వస్తున్నాయి. ఏపీకి దీన్నొక గేమ్‌ఛేంజర్‌గా చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలు అంతాఇంతా కాదు. కొంచెం నిగూఢంగా ఆలోచిస్తే పేరుకే 200 టీఎంసీల వరద నీళ్లని అంటున్నారు. కానీ, దీని ద్వారా ఊహించలేని జలదోపిడీ జరుగబోతుందన్నది వాస్తవం. ఒకవేళ చంద్రబాబు చెప్తున్నట్టుగానే జీబీ లింక్ పూర్తయితే ఏపీలోని నలుమూలలకు గోదావరి పరవళ్లు తొక్కుతుంది. అందుకు అవసరమైన కెనాల్ వ్యవస్థను కూడా ఎప్పుడో సిద్ధం చేసుకున్నారు. ఒక విధంగా చెప్పాలంటే చంద్రబాబు-మోదీ జతకట్టి మన నీటి హక్కులను హరించేందుకు విఫలయత్నం చేస్తున్నారు. ఒక జల గజ దోపిడీ. కానీ, ఏ మాటకామాట చెప్పుకోవాలి. ప్రజల ఆకాంక్షల ప్రకారం పాలన చేయడమనేది నాయకుడి లక్షణం. కానీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహారం మాత్రం ఇలా ఉంది. స్వరాష్ట్ర ప్రజలు నీరులేక కటకటలాడినా ఆయనకు పట్టదు. అంతేగాక, కాళేశ్వరం విషయంలో కేసీఆర్‌కు నోటీసులు పంపుతూ, తన సీటును కాపాడుకునేందుకు ఢిల్లీకి మూటలు మోసుకెళ్లడమే తప్ప అక్కడి నుంచి చిల్లిగవ్వ తెచ్చిన దాఖలాల్లేవు.

## పని ఆవగింజంత.. ప్రచారం గుమ్మడికాయంత!



'రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. అయినప్పటికీ ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలి, వారి సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచనతోనే మా ప్రభుత్వం ఉన్నది. మొదటి తారీఖునే జీతాలు చెల్లిస్తున్నాం. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, కొత్త పథకాలూ తీసుకొచ్చాం. ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా ప్రభుత్వ బాధ్యత. ఉద్యోగుల సమస్యలకు క్యాబినెట్ సమావేశంలో పరిష్కార మార్గాన్ని కనుగొంటాం' అని ఉద్యోగ సంఘాల జేఏసీ సమావేశంలో సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగులను నమ్మబలికారు. అంతకుముందు ఉద్యోగుల సమస్యలపై నియమించిన త్రీమెన్ కమిటీ ఉద్యోగ సంఘాలతో పలుమార్లు సమావేశమై, స్వీకరించిన విజ్ఞప్తులను మంత్రుల కమిటీకి నివేదించింది. కానీ, ఇప్పుడు ఉద్యోగులకు ఒరిగిందేమిటి? అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు చేసింది. ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న మూడు డీఏల తక్షణ చెల్లింపు, మొదటి తారీఖున వేతనాలు, సప్లిమెంటరీ బిల్లులను 15 పని దినాల్లో చెల్లించడం, సీపీఎస్ విధానం స్థానంలో ఓపీఎస్, సకాలంలో డీఏ ప్రకటన, జీవో 317ను సమీక్షించడం, ఏటా వేసవిలో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు, ఆరు నెలల్లోపు కొత్త వేతన సవరణ కమిషన్ సిఫారసుల అమలు, అన్ని దవాఖానల్లో, అన్ని రోగాలకు వైద్య సదుపాయం అందేలా హెల్త్‌కార్డులు లాంటి అనేక హామీలను అభయహస్తం పేరిట విడుదల చేసిన మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పొందుపరిచింది. కానీ, 16 నెలలైనా డిమాండ్లపై ఉలుకుపలుకు లేదు. ఈ నేపథ్యంలో 205 ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో కూడిన ఉద్యోగుల జేఏసీ 2024 ఆగస్టు 29న ఏర్పాటైంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు సహా 57 డిమాండ్లను (అందులో 12 మాత్రమే ఆర్థికపరమైనవి) ప్రభుత్వం ముందుంచింది. కానీ, ఉద్యోగులకు దక్కింది ఒక డీఏ, మిగతా ఆర్థిక డిమాండ్లను మార్చి తర్వాత పరిష్కరిస్తామనే హామీ మాత్రమే. నిజానికి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే ఆర్థిక భారం లేని 45 డిమాండ్లకు పరిష్కారం దొరికేది. వాస్తవానికి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 16 నెలల వరకు ఉద్యోగులు వేచిచూశారు. అయినప్పటికీ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదు. ఆందోళనకు సిద్ధమైన ఉద్యోగులతో చర్చించకుండా ముఖ్యమంత్రి తన హెూదాను మరచి అసహనంతో 'నన్ను కాల్చుకు తిన్నా.. కోసుకుతిన్నా, జీతాలివ్వడానికి డబ్బులు లేవు. జీతాలివ్వడం కోసం ఏ సంక్షేమ పథకాన్ని ఆపమంటారో చెప్పండి' అని ప్రకటించారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని, ప్రజలకు, ఉద్యోగులకు మధ్య చిచ్చుపెట్టే కుట్ర ఆ వ్యాఖ్యల వెనుక దాగి ఉన్నదని జేఏసీ స్పందించింది. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని మాత్రమే తాము కోరుతున్నామని జేఏసీ బదులిచ్చింది. అయితే, తాజాగా క్యాబినెట్ ఆమోదించిన డిమాండ్లు ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేశాయి. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలలో ప్రస్తుతం ఒక్క డీఏ మాత్రమే చెల్లిస్తామని, ఆరునెలల తర్వాత ఏప్రిల్‌లో మరో డీఏ ఇస్తామని క్యాబినెట్ ప్రకటించింది. ప్రతినెలా రూ.700 కోట్లను ఉద్యోగుల బకాయిల చెల్లింపు కోసం విడుదల చేస్తామని చెప్పింది. ఉద్యోగి భాగస్వామ్య చెల్లింపుతో వైద్య చికిత్సలకు అనుమతిస్తూ ఆరోగ్య ట్రస్టు ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, ఇందులో ఆర్థిక భారం లేని డిమాండ్లను వెంటనే ఆమోదిస్తున్నామనే ప్రకటన లేదు. మరి అభయహస్తం హామీల సంగతేమిటి? వెంటనే మూడు డీఏలు, ఆరు నెలల్లో పీఆర్సీ, సీపీఎస్ రద్దు వంటి హామీలను క్యాబినెట్ బుట్టదాఖలు చేసిందా? అనే అనుమానాలు ఉద్యోగుల్లో మొదలయ్యాయి. 2025 జూలై, 2026 జనవరిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించే డీఏలతో కలిపి మళ్లీ 5 డీఏలు పెండింగులో ఉంటాయి. 5 డీఏలు ఏ రాష్ట్రంలోనూ పెండింగ్‌లో లేవు. డీఏ ఇవ్వడానికే బడ్జెట్ లేకపోతే ఇంకా పీఆర్సీ అటకెక్కినట్టేనా? క్యాబినెట్ చర్చలో పీఆర్సీ ప్రస్తావనే లేదు. 2023 జూలై 1 నుంచి ఇవ్వాల్సిన పీఆర్సీకి ఇప్పటికే 24 నెలలు గడిచిపోయింది. ఈ పీఆర్సీ ప్రకటనతో ఇంకెన్ని నెలలు నష్టపోవాలో? నగదు రహిత చికిత్స కోసం ప్రతి ఉద్యోగి, పెన్షనర్ నుంచి నెలకు రూ.500 తీసుకునే ప్రతిపాదన వల్ల లాస్ట్ గ్రేడ్ ఉద్యోగులకు, పెన్షనర్లకు, గెజిటెడ్ ఉద్యోగులకు మధ్య తేడా ఉండదు. గుడ్డిలో మెల్లలాగా ఉద్యోగులు ఎదురుచూస్తున్న గరిష్ఠ పరిమితి లేని నగదు రహిత వైద్యం అందుబాటులోకి రావడం సంతోషకరం. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి చైర్మన్‌గా అధికారులతోపాటు ఉద్యోగులతో ట్రస్ట్ ఏర్పాటు చేయడం ఆహ్వానించదగినది. ఇక నెలకు రూ.700 కోట్ల చొప్పున బకాయిలు చెల్లిస్తే రూ.11 వేల కోట్లు చెల్లించడానికి ఎన్ని సంవత్సరాలు పడతాయో ఆలోచించాలి? ప్రతి నెల ఉద్యోగులు రిటైర్ అవుతుంటారు. ఏ నెలలో రిటైర్ అయినవారికి ఆ నెలలోనే బెనిఫిట్స్ చెల్లించడం కోసం ఇంకా ఎంత కాలం ఎదురుచూడాలో? ఇచ్చేది ఆవ గింజంత, చేసుకునే ప్రచారం మాత్రం గుమ్మడి కాయంత! ప్రభుత్వం ఒక డీఏ ఇస్తూ, 2 డీఏలు ఇస్తున్నట్టు ప్రచారం చేసుకుంటున్నది. ఈ మాత్రం దానికే ఘనత వహించిన జేఏసీ హర్షం వ్యక్తం చేస్తున్నది. ప్రభుత్వానికి కృతజ్ఞతలూ చెప్పింది. ఆందోళన చేస్తారా, లేదా అన్నది స్పష్టత లేదు. ఉద్యోగుల్లో పోరాట పటిమను పెంచి, ఆందోళనను తీవ్రతరం చేయాల్సిన నాయకత్వం చేష్టలుడిగి, ఇచ్చిందే మహాభాగ్యమని సంతోషపడటం శోచనీయం. ఇప్పటికైనా జేఏసీ నాయకత్వం మేల్కొని ఉద్యోగులను పోరాట పథంలో నడిపించాలి. ఆర్థిక, ఆర్థికేతర డిమాండ్ల సాధనలో కీలకపాత్ర పోషించాలి. లేకపోతే ఉద్యోగుల ప్రయోజనాలు అపరిష్కృతంగా ఉండి, తీవ్రంగా నష్టపోతారు.

## తక్కిన వారికైనా వివేకం వద్దా?

కాంగ్రెస్, ప్రజాస్వామిక సంప్రదాయాలు గల పార్టీ అయినప్పుడు, ముఖ్యమంత్రికి వివేకం లేకున్నా తక్కినవారికైనా ఉండనక్కరలేదా? తక్కిన అందరికీ కాకపోయినా కొందరికైనా? కొందరు మంత్రులు, కొందరు పార్టీ నాయకులకు? వీరందరికి మించి ఢిల్లీ పెద్దలకు? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరు వల్ల ప్రభుత్వ పాలన భ్రష్టమవుతూ, కాంగ్రెస్ ప్రతిష్ఠ నానాటికి అడుగంటుతుండగా వీరంతా ఏమి చేస్తున్నట్టు? పరిస్థితులు ఇదేవిధంగా కొనసాగితే, ఆ ముఖ్యమంత్రి అనే అతిథి పాత్రధారుని మాట ఎట్లున్నా చివరికి పార్టీతో పాటు తమ పడవ కూడా మునుగుతుందనే ప్రమాదాన్ని గ్రహించలేని వారా వీరంతా? గత ఏడాదిన్నరగా రేవంత్‌రెడ్డి పరిపాలన, వ్యక్తిగత వ్యవహరణ ఏ విధంగా ఉన్నాయో రాష్ట్ర ప్రజలతో పాటు కాంగ్రెస్ వాదులు, పార్టీ అధిష్ఠానం గమనిస్తున్న విషయమే. వారు గమనిస్తున్నారనేందుకు అనేక సూచనలు కనిపిస్తున్నాయి కూడా. మంత్రులు ఆయనతో క్యాబినెట్‌లోనే విభేదించటం, బయట తమ వారి మధ్య విమర్శించటం, ఎమ్మెల్యేలు తలలు పట్టుకోవటం, కార్యకర్తలూ పార్టీ అభిమానులైతే నిట్టూర్పులూ, ప్రజల వద్ద తాము సైతం వాపోవటం వంటివి ఈ సరికి సాధారణ దృశ్యాలైపోయాయి. రేవంత్‌రెడ్డి వంటి స్వభావం గలవారు, అధికారాన్ని ఆశ్రయించి లాభపడటం తప్ప పార్టీతో ఎటువంటి అనుబంధం లేనివర్గాలు మాత్రం ఆయన కోసం గొంతులు చింపుకొని చిందులు వేయటం కనిపిస్తున్నది. ఇక ఢిల్లీ నాయకత్వం విషయానికి వస్తే, పార్టీకి రేవంత్‌రెడ్డి ఒక గుదిబండగా మారారన్నది వారికి అర్థమైందని చెప్పేందుకు రెండే రెండు దృష్టాంతాలు మాత్రం చెప్తే సరిపోతుంది. ఒకటి, పార్టీకి మకుటం లేని మహారాజైన రాహుల్‌గాంధీ తనకు ఎన్నిసార్లు ఢిల్లీకి తిరిగినా కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవటం. ఆ స్థితి, లేదా దుస్థితి కూడా అంతకుముందు కూడా ఉండగా, ఇటీవల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఆయన కుటుంబంతో సహా ఆహ్వానించి, తెలంగాణ భవన్‌లో చెమటలు కక్కుతూ ఎదురుచూస్తుండిన ముఖ్యమంత్రికి ఆహ్వాన తిరస్కార సత్కారం చేయటం పుండు మీద కారం చల్లినట్టు చేసింది. ఆయనకు గల గౌరవం, స్థానం ఎటువంటివో ప్రజలకు సరేసరి కాగా, కాంగ్రెస్‌లో ఆబాలగోపాలానికి ఇన్నాళ్లలో మరెప్పుడూ లేనంతగా కొట్టవచ్చినట్టు అర్థమైంది. ఇప్పుడు మంత్రివర్గ విస్తరణలోనూ తన మాట చెల్లలేదు. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టెడ్ కంపెనీల స్టాక్ సూచీల ఎగుడు దిగుడులు మనకు రోజువారీగా రిపోర్టు అయినట్టు, నాయకుల స్టాక్ సూచీలు తెలిసే పద్ధతి లేదుగానీ, ఉండి ఉంటే ఆ రోజున రేవంత్ రెడ్డి సూచీ ఎంత పతనమైందో తెలిసేది. పాశ్చాత్య దేశాలలో 'ప్యూ' (పీఈడబ్ల్యూ) వంటి ప్రజాభిప్రాయ సేకరణ సంస్థలు ప్రతి ముఖ్యమైన అంశంపై, పరిణామంపై ఎప్పటికప్పుడు సేకరణలు జరిపి ఫలితాలను ప్రకటిస్తుంటాయి. భారతదేశంలో రకరకాల సంస్థలు అనేకం ఉన్నాయి. ఎన్నికలతో సంబంధం గలవి కూడా ఉన్నాయి. కానీ, ఎందువల్లనో 'ప్యూ' తరహావి లేవు. ఉండినట్టయితే, రేవంత్ రెడ్డి స్టాక్ ఆ రోజున ఎంత పతనమైందో తెలిసేది. అసాంఘిక శక్తుల వ్యక్తిత్వాలు ఎప్పుడైనా బలమైనవే అయినట్టు, రేవంత్‌రెడ్డి వంటి నేపథ్యం గల రాజకీయ నాయకులలోనూ అటువంటి బలం కనిపిస్తుంటుంది. తమ వల్ల ప్రభుత్వానికి, పార్టీకి, ప్రజలకు ఎన్ని నష్టాలు జరిగినా, ఎన్ని విమర్శలు వచ్చినా, రేవంత్‌రెడ్డి వంటివారు తమను తాము మార్చుకోకపోవటం, లేదా మార్చుకోలేకపోవటం అటువంటి వ్యక్తిత్వాలకు గల బలంలోని బలహీనత. ఇక్కడ అర్థం కావలసిన విషయాలు రెండున్నాయి. అటువంటి బలం కాంగ్రెస్ పార్టీకి ఒక ప్రత్యేక పరిస్థితిలో అవసరమైంది. తెలంగాణలో పార్టీ వరుసగా రెండు సార్లు అధికారంలోకి రాలేకపోయిన సమయంలో, రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులలో ఒక దాదా వలె మాట్లాడి ప్రవర్తించి అధికారం ఆశ కల్పించగల వారు ఎవరూ కనిపించలేదు అధిష్ఠానానికి. హిమాచల్, కర్ణాటక తర్వాత ఇంకొక రాష్ట్రంలోనైనా అధికారం రాకపోతే పరువు నిలిచేటట్టు లేదు. అందుకోసం 'ఎటువంటి' వాడైనా సరేననుకున్నారు. అట్లా అనుకోవటానికి, రేవంత్ రెడ్డి తరహా 'బలా'నికి సరిపోయింది. అందుకు అలవిగాని హామీలను హిమాచల్, కర్ణాటక తరహాలో తోడు చేసుకున్నారు. అంతవరకు అంతా బాగున్నది. లక్ష్యం నెరవేరింది. ఆ తర్వాత రేవంత్‌రెడ్డి పరిపాలన, వ్యక్తిగత వ్యవహరణ సవ్యంగా ఉండినట్టయితే ఎవరికీ ఏ సమస్య ఉండకపోయేది. రెండవ కోణం రుణాంశ అయినందున మొదటి కోణపు ధనాంశను నెగెట్ చేసి శూన్యస్థితికి నెట్టివేసింది.. కానీ ఆయన దిద్దుబాటుకు బదులు మరింత రెచ్చిపోయారు. పైన చెప్పుకొన్న తరహాలో ఆయన వంటి వ్యక్తిత్వం గలవారు సర్వసాధారణంగా అనుభవాల ను బట్టి దిద్దుబాటు చేసుకునే బదులు మరింత రెచ్చిపోతుంటారు. తమ 'బలా'నికి అదే నిదర్శనమని నమ్ముతారు. మానసికతలు, వ్యక్తిత్వాల రీ త్యా ఇటువంటి వారు ఒక తరగతి. వారు ఒక వయసు తర్వాత మారటం చాలా అరుదు. రేవం త్ ఇక మారడని కాంగ్రెస్ వారే అంటున్నారు. అందువల్ల, నిర్ణయించుకోవలసింది వారి ఉనికికి బాధ్యులైనవారు. మరొక విధంగా చెప్పాలంటే వారిని భరించేవారు. ప్రజలను ఎక్కడ కదిలించినా ఒక్క రోజు కూడా భరించలేమని అంటున్నారు. ఇంకా మూడేండ్లు భరించాలా అని బాధపడుతున్నారు. నిర్ణయం అంతవరకు వారి చేతుల్లో లేదు. కానీ, పార్టీ చేతిలో ఉంది. ఉద్దేశం తనను తప్పించాలని కాదు. కానీ, సరిదిద్దాలని. ఆయన తనను తాను సరిదిద్దుకోనప్పుడు, కనీసం అటువంటి ఆలోచనైనా ఉన్నట్టు



కనిపించనప్పుడు, ఆ బాధ్యతను పార్టీ తీసుకోక తప్పదు. పార్టీ అనే మాటలోకి మంత్రివర్గ సభ్యులు, పీసీసీ, సీనియర్ నాయకులు, ఇతర నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానుల నుంచి అంతిమంగా ఏఐసీసీ నాయకత్వం వరకు వస్తారు. వివేకం రేవంత్‌రెడ్డికి లేకపోయినా, పార్టీ శ్రేయస్సు దృష్ట్యా తక్కినవారికైనా ఉండాలి. కానీ, కనిపిస్తున్నదేమంటే, పైన అన్నట్టు కొందరు రేవంత్‌రెడ్డి వల్ల, పార్టీ అధికారంలో ఉండటం వల్ల కలిగే రకరకాల ప్రయోజనాలు పొందటం కోసమని అసలేమీ మాట్లాడటం లేదు, లేదా తనకు మద్దతుగా గొంతులు చించుకొని చిందులు వేస్తున్నారు. కొందరు రేవంత్‌రెడ్డి ఎంత అప్రతిష్టపాలై తొందరగా పోతే తమకంత అవకాశాలు వస్తాయనుకుంటున్నారు. కొందరు జనాంతికంగా మాట్లాడుకోవడం తప్ప మౌనం వహిస్తున్నారు. ఢిల్లీ నాయకులేమో ఈయన వల్ల కలిగే ప్రయోజనాల కారణంగా సగం సగం మాట్లాడటం, తమ నిరసనను సగం సగం చూపడం తప్ప, విషయం చేయి దాటకుండా ఉండేందుకు, చివరికి పుట్టి మునగకుండా జాగ్రత్త పడటానికి చేయవలసిందేమిటో చేయడం లేదు. సాధారణ ప్రజల్లో అనేకులు మాత్రం, రేవంత్‌రెడ్డి ఇట్లాగే ఉండాలని, మళ్లీ ఎన్నికల దాకా పాలించాలని, అట్లయితేనే తను, కాంగ్రెస్ పార్టీ కూడా చిత్తు చిత్తుగా ఓడటం ఖాయమవుతుందని కోరుకుంటున్నారు. మరొక స్థాయిలో ఆలోచిస్తే, 140 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీలో నాయకులను, ముఖ్యమంత్రులను, చివరికి ప్రధానమంత్రులను, ఏఐసీసీ అధ్యక్షులను కూడా విమర్శలతో, అవసరమైన చర్యలతో క్రమశిక్షణలో పెట్టిన గొప్ప సంప్రదాయం ఉంది. ఇందిరాగాంధీ కాలం నుంచి అది జాతీయ స్థాయిలో భంగపడింది. ఆ తర్వాత పార్టీ బలహీనపడి అధికారాన్ని కోల్పోతూ, చీలుతూ కొత్త దశ ఆరంభమైంది. రాష్ట్రాల్లో పార్టీని గెలిపించగలవారి మాటకు దాదాపు ఎదురులేకుండా పోయింది. నిధుల సేకరణకు కూడా వారే ఆధారం కావడంతో వారు మరింత బలవంతులయ్యారు. ఇవే అనుపాతాల్లో కేంద్ర నాయకత్వాలు బలహీనపడసాగాయి. రేవంత్‌రెడ్డి వంటి వారిని అనీ అనలేని పరిస్థితి ఎదురుకావడం వెనుక ఈ పరిస్థితులన్నీ ఉన్నాయి. అవెట్లున్నా అంతిమ విశ్లేషణలో వివే కం లేని తనం వివేకం లేకపోవడమే. కాంగ్రెస్ స్లో మోషన్ ఆత్మహత్యకు అదీ ఒక కారణం.

## భారతీయు పర్యాటకులకు బడ్జెట్ ఫ్రెండ్లీ విదేశీ యాత్రలు..

# వీసా లేకుండానే ఆ దేశాలను సందర్శించవచ్చట!





ప్రస్తుత పోటీ ప్రపంచంలో పనిభారం, ఒత్తిడి నుంచి కాస్తా ఉపసమనం పొందేందుకు విహార యాత్రలు, విదేశీ పర్యటనలకు వెళ్లాలని చాలా మంది అనుకుంటుంటారు. కానీ వాటికి అయ్యే ఖర్చులు, బడ్జెట్ పరిమితుల చూసి వారి ప్రయాణాలను వాయిదా వేస్తుంటారు. అయితే, ఇలా విదేశీ యాత్రలకు వెళ్లాలనుకునే భారతీయ ప్రయాణికులు ఇప్పుడు తక్కువ ఖర్చుతోనే ప్రపంచంలోని ఈ అద్భుతమైన దేశాలను సందర్శించవచ్చు. ఇటీవలి ట్రావెల్ గైడ్‌లు, పర్యాటక రంగ నిపుణుల తెలిపిన వివరాల ప్రకారం. ప్రపంచంలోని కొన్ని దేశాలు భారతీయులకు తక్కువ ఖర్చుతో తమ దేశల సందర్శనకు వీలు కలిపిస్తున్నాయి. వీటితో పాటు వీసా ప్రక్రియలను కూడా సులబతరం చేశాయి. అక్కువ ఖర్చుతో ప్రయాణ అనుభవానలు అందుబాటులోకి తెచ్చిన దేశాల్లోథాయ్‌లాండ్, నేపాల్, భూటాన్, శ్రీలంక ఉన్నాయి భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట. భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట.

భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హెూటళ్లు లభిస్తాయట. భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హెూటళ్లు లభిస్తాయట.



సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు. సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు.

వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి



పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు. వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు.

విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం. విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం.

# మీకు ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా? గుండెకు వాపు ప్రమాదం.. జాగ్రత్త!



గుండె జబ్బులు ఎవరినైనా ప్రభావితం చేయవచ్చు. నిర్లక్ష్యం చేస్తే, అది ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. సకాలంలో రోగ నిర్ధారణ, నివారణ చర్యలు మిమ్మల్ని సురక్షితంగా ఉంచడానికి సహాయపడతాయి. నిపుణులు ఇచ్చిన ఈ క్రింది చిట్కాలను పాటించడం ద్వారా మీరు ఈ సమస్య నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. ముంబైలోని సర్ హెచ్.ఎన్. రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్‌లో కార్డియాక్ సర్జన్ డాక్టర్ బిపిన్ చంద్ర భామ్రే గుండె జబ్బు అంటే ఏమిటో వివరిస్తున్నారు?

### గుండెల్లో మంట అంటే ఏమిటి?

గుండె వాపు. దీనిని మయోకార్డిటిస్ (గుండె కండరాల వాపు) లేదా పెరికార్డిటిస్ (గుండె బయటి పొర వాపు) అని కూడా పిలుస్తారు. ఇది ఇన్ఫెక్షన్, ఆటో ఇమ్యూన్ రియాక్షన్ లేదా హానికరమైన పదార్థాలకు గురికావడం వల్ల గుండె పనితీరు దెబ్బతింటుంది. ఈ పరిస్థితి గుండె రక్తాన్ని సమర్థవంతంగా పంప్ చేసే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. వెంటనే చికిత్స చేయకపోతే సమస్యలకు దారితీస్తుంది. ఈ పరిస్థితి ఏ వయసులోనైనా సంభవించవచ్చు. కొన్నిసార్లు జలుబు, ఫ్లూ లేదా %జూ౦×ణ%-19 వంటి వైరల్ అనారోగ్యం తర్వాత కూడా కనిపిస్తుంది.

### ప్రారంభ లక్షణాలు ఏమిటి?

ఛాతీ నొప్పి లేదా అసౌకర్యం విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు కూడా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అసాధారణ అలసట ఛాతీ నొప్పి లేదా క్రమరహిత హృదయ స్పందన పాదాలు, చీలమండలు లేదా కాళ్ళ వాపు తలతిరగడం లేదా మూర్ఛపోవడం జ్వరం లేదా ఇన్ఫెక్షన్ లక్షణాలు ఈ లక్షణాలు ఒత్తిడి లేదా అజీర్ణం వంటి ఇతర పరిస్థితులను పోలి ఉండటం వలన గందరగోళంగా ఉండవచ్చు. అయితే, గుండెల్లో మంట విషయానికి వస్తే, దానిని విస్మరించకండి. అలాగే సకాలంలో చికిత్స పొందండి. సకాలంలో చికిత్స కోలుకునే అవకాశాలను పెంచుతుంది.

### లక్షణాలను ఎందుకు విస్మరించకూడదు?

ఈ గుండె వాపు గుండెను బలహీనపరుస్తుంది. రక్తాన్ని పంప్ చేసే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. చికిత్స చేయకపోతే ఇది ఈ క్రింది సమస్యలకు దారితీస్తుంది. గుండె ఆగిపోవడం, అసాధారణ గుండె లయ (అరిథ్మియా), రక్తం గడ్డకట్టడం, శాశ్వత గుండె దెబ్బతినడం, తీవ్రమైన సందర్భాల్లో, ఆకస్మిక గుండెపోటు. లక్షణాలను విస్మరిస్తే, రోగి ఆరోగ్యం క్షీణిస్తుంది. ఆ వ్యక్తి రోజువారీ కార్యకలాపాలను సులభంగా చేయలేడు. అందువల్ల ఈ పరిస్థితి ప్రాణాంతకం కావచ్చు.

### గుండెల్లో మంటను నివారించడానికి చిట్కాలు:

చేతుల పరిశుభ్రతను పాటించడం. అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో సంబంధాన్ని నివారించడం, ఫ్లూ, 19 వంటి వ్యాక్సిన్‌లపై తాజాగా ఉండటం ద్వారా ఇన్ఫెక్షన్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. పోషకమైన ఆహార ఎంపికలు చేసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం. మీ రోగనిరోధక శక్తిని పెంచుకోండి. ధూమపానం, మద్యం సేవించడం, మాదకద్రవ్యాల వాడకాన్ని మానుకోండి. ఎందుకంటే ఈ పదార్థాలు గుండెను చికాకుపెడతాయి. వాపు ప్రమాదాన్ని పెంచుతాయి. మీకు ఛాతీ నొప్పి లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురైతే, వైద్య సహాయం తీసుకోండి. ఒత్తిడి రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. వాపును పెంచుతుంది. యోగా, ధ్యానం లేదా లోతైన శ్వాస వ్యాయామాలు చేయండి. మీకు అధిక రక్తపోటు, మధుమేహం లేదా ఆటో ఇమ్యూన్ రుగ్మతలు ఉంటే, వాటిని సరిగ్గా నిర్వహించండి. గుండె జబ్బులను ముందుగానే గుర్తిస్తే చికిత్స చేయవచ్చు. ప్రారంభ లక్షణాలను విస్మరించవద్దు. అలాగే మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి నివారణ చర్యలు అనుసరించండి.

## బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?

# ఆహారం లేకుండా ఎన్ని రోజులు జీవిస్తాయి?



బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై.. స్వల్ప గాయంతో కూడా చనిపోయే కీటకాలను మీరు చాలా చూసి ఉంటారు. కానీ తల నరికిన తర్వాత కూడా 9 రోజులు బతికే ఒక కీటకం కూడా ఉంది. అదే బొద్దింక. దీని తల తెగిపోయిన తర్వాత కూడా అది దాదాపు 9 రోజులు బతికే ఉంటుంది. మరి ఎలా బతుకుతుందో తెలుసుకుందాం. బొద్దింకల మనుగడ గురించి ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. నిజానికి, ఇది ఒక అద్భుతం లేదా మాయాజాలం కాదు. కానీ బొద్దింక శరీరంలో ఉన్న ఒక ప్రత్యేక నిర్మాణం వల్ల ఇది జరుగుతుంది. బొద్దింకలు వాటి ముక్కు ద్వారా శ్వాస తీసుకోవు. వాటి శరీరంలో శ్వాస తీసుకోవడానికి చాలా చిన్న రంధ్రాలు ఉంటాయి. వాటి ద్వారా అవి గాలి పీల్చుకుంటాయి. అందుకే బొద్దింక తల నరికిన తర్వాత కూడా అది 9 రోజులు సజీవంగా ఉంటుంది.

### 9 రోజుల తర్వాత మరణిస్తుందా?

9 రోజులు జీవించిన తర్వాత బొద్దింక చనిపోతుంది. బొద్దింక ఆకలి కారణంగా చనిపోతుంది. ఎందుకంటే బొద్దింక ఒక వారం కంటే ఎక్కువ కాలం ఆకలి, దాహంతో తట్టుకోగలదు. బొద్దింక తలను తెగినప్పుడు అది దాదాపు 9 రోజులు ఆహారం, నీరు లేకుండా బతికే ఉంటుంది. ఆ తర్వాత చనిపోతుంది. అంటే 9 రోజుల పాటు ఎలాంటి ఆహారం లేకుండా బతికే సామర్థ్యం ఉంటుంది.

### బొద్దింకలపై ప్రయోగం:

ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 20, మార్చి 4న బొద్దింకలపై ప్రయోగం నిర్వహించారు నిపుణులు. రెండు బొద్దింకలను పట్టుకుని వాటికి ఎలాంటి ఆహారం లేదా నీరు ఇవ్వకుండా ఏసీ కంటైనర్‌లో పెట్టి, ప్రతిరోజూ వాటిని గమనించారు. తొలి వారం అవి చాలా చురుకుగా ఉండి, బయటకి వచ్చేందుకు ప్రయత్నించాయి. రెండో వారం వాటి ప్రవర్తనలో చాలా తేడా కనిపించిందని తెలిపారు. తర్వాత మెల్లమెల్లగా వాటి శరీర కదలికలు తగ్గాయి. చివరికి పూర్తిగా కదలకుండా దాదాపు గాఢ నిద్రలోకి జారుకున్నట్లు అయ్యాయి. కానీ, అవి బతికే ఉన్నాయి. రెండు నెలలు బతికిన తర్వాత, ఏప్రిల్ 17న మొదటిసారి పట్టుకున్న బొద్దింక చనిపోయింది. అంటే ఆహారం లేదా నీరు లేకుండా ఈ బొద్దింక 56 రోజులు బతకగలిగింది. అలాగే, రెండో బొద్దింక మే 5న చనిపోయింది. ఇది ఆహారం లేదా నీరు లేకుండా 62 రోజులు బతికింది. బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై పరిశోధనలు చేసే డాక్టర్ జోసెఫ్ కాంకెల్ చెప్పారు.

### బొద్దింకల ద్వారా అనేక వ్యాధులు వ్యాపిస్తాయి.

బొద్దింక అనేది చెత్త నుండి పుస్తకాలు, పండ్లు, స్వీట్లు, ఆహారం వరకు ప్రతిదీ తినే జీవి. కానీ బొద్దింకలు ఫుడ్ పాయిజనింగ్, టైఫాయిడ్, అలెర్జీ, దద్దుర్లు, కళ్ళ నుండి నీరు కారడం, నిరంతర తుమ్ములు, అనేక తీవ్రమైన వ్యాధులను కూడా వ్యాపిస్తాయి.

### శ్వాస లేకుండా 40 నిమిషాలు

బొద్దింక గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే అది దాదాపు 40 నిమిషాలు తన శ్వాస లేకుండా ఉండగలదు. అందుకే అది నీటిలో మునిగి చనిపోదు. బొద్దింక జీవితకాలం దాదాపు 1 సంవత్సరం. అలాగే బొద్దింక పెద్దదిగా మారడానికి దాదాపు 4 నెలలు పడుతుంది.

## గర్భధారణ సమయంలో మహిళలు ఖర్జూరాలు ఎందుకు తినాలి? ప్రయోజనాలేంటి?



అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.. ఖర్జూరాలు ఫోలేట్ చాలా మంచి మూలంగా పరిగణిస్తారు. ఇది అందరికీ అవసరమైనదిగా ఉంటుంది. కానీ గర్భిణీ స్త్రీలకు ఇది చాలా ముఖ్యమైనది. గర్భధారణ సమయంలో మహిళలు తరచుగా ఫోలేట్ సప్లిమెంట్లను తీసుకోవాలని సలహా ఇస్తారు వైద్యులు. అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఫైబర్, పోటాషియం.. మరెన్నో..: ఖర్జూరాలు ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, ఫోలేట్, విటమిన్ కె, విటమిన్ బి6 వంటి ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు శిశువు ఆరోగ్యకరమైన అభివృద్ధికి, తల్లి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. సహజ శక్తికి మూలం: ఖర్జూరాలు కార్బోహైడ్రేట్ల సహజ మూలం. ఇవి గర్భధారణ సమయంలో తక్షణ శక్తిని అందించగలవు, అలసటతో పోరాడగలవు. మిమ్మల్ని చురుకుగా ఉంచుతాయి. అవి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి: ఖర్జూరాలలో అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఇది గర్భధారణ సమయంలో సాధారణ సమస్య. ఫైబర్ క్రమం తప్పకుండా ప్రేగు కదలికలను ప్రోత్సహించడానికి, జీర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం.. గర్భం చివరి దశలలో ముఖ్యంగా చివరి కొన్ని వారాలలో ఖర్జూరాలు తినడం వల్ల గర్భాశయ విస్తరణను ప్రోత్సహిస్తుంది. ఖర్జూరాలు రక్తపోటు నియంత్రణ: ఖర్జూరాలలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తపోటులో హెచ్చుతగ్గులను అనుభవించే గర్భిణీ స్త్రీలకు ఇది ప్రయోజనకరంగా ఉండవచ్చు. బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?.. ఆహార లేకుండా ఎన్ని రోజులు.. స్టార్ గుర్తు ఉన్న రూ.500 నోటు నకిలీదా..? ఆర్బీఐ ఏం చెప్పింది! ఒక్క ఫోన్ కాల్.. అకౌంట్ నుంచి రూ.1.4 కోట్లు మాయం.. రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు పుష్కలంగా ఐరన్: గర్భధారణ సమయంలో ఐరన్ లోపం ఒక సాధారణ ఆందోళన. ఖర్జూరాలు ఇనుముకు మంచి మూలం. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, రక్తహీనతను నివారించడానికి అవసరం. వాటికి యాంటీఆక్సిడెంట్ లక్షణాలు: ఖర్జూరాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి కణాలను రక్షించడంలో సహాయపడతాయి.

# కొబ్బరికాయలో దాగివున్న ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..!



కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది. కొబ్బరి ఉత్పత్తులను ఏ రకంగా తిన్నా కూడా శరీరానికి బోలెడు బెనిఫిట్స్ అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి పోషకాలు సమృద్ధిగా ఉన్న కాయ. కొబ్బరి నీళ్లు, కొబ్బరి పాలు, కొబ్బరి నూనె విలువైనవి. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, సహజ ఎలక్ట్రోలైట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఫలితంగా కొబ్బరిని ఏ రకంగా చూసుకున్న కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని అంటున్నారు. కొబ్బరితో కలిగే శక్తివంతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం. కొబ్బరి నూనెతో చాలా మంది ఆయిల్ పుల్లింగ్ చేస్తుంటారు. దంత క్షయం, ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులను కలిగించే బాక్టీరియాను కొబ్బరి నూనెను పుక్కిలించి తగ్గించుకోవచ్చు. కొబ్బరిలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఫైబర్, కొవ్వు సమృద్ధిగా ఉండి, ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. కొబ్బరిలో ఫినోలిక్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి యాంటీఆక్సిడెంట్లు, ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడానికి, %ణచీూ% నష్టం జరగకుండా కాపాడతాయి. కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది.

## గర్భనిరోధక మాత్రలు నిజంగా సేఫేనా..?

# నిపుణులు ఏం చెబుతున్నారు..?



మహిళలందరూ గర్భనిరోధక మాత్రలు వాడటం సౌకర్యంగా భావిస్తారు. ఇవి గర్భధారణను నియంత్రించడం కోసం ఎంతో కాలంగా ఉపయోగిస్తున్న పద్ధతులు. అయితే ఇలాంటి మాత్రలు వాడినప్పుడు కొంతమందికి ప్రమాదాలు ఉండవచ్చని కొత్త అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఈ మందులు కొన్ని రకాల గుండె సంబంధిత సమస్యలతోపాటు పక్షవాతం అనే తీవ్రమైన ప్రమాదాన్ని కూడా పెంచవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. గర్భనిరోధక మందుల వాడకానికి ముందు వైద్యుల సలహా తప్పనిసరిగా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ మధ్యకాలంలో 18 నుంచి 49 ఏళ్ల మధ్య యువతుల్లో కనిపించే క్రిప్టోజెనిక్ స్ట్రోక్ (ఏ కారణం లేకుండా మెదడులో రక్త ప్రవాహం ఆగిపోవడం)పై పరిశోధనలు జరిగాయి. వీటిలో హార్మోన్ మాత్రలు వాడే మహిళల్లో ఈ ప్రమాదం మూడు రెట్లు ఎక్కువగా ఉండటం గుర్తించారు. అంతేకాకుండా ఇతర ఆరోగ్యపరమైన ప్రమాదకారక అంశాలు ఉన్నా కూడా స్ట్రోక్ వచ్చే అవకాశంలో గణనీయమైన తగ్గుదల కనిపించలేదని పరిశోధకులు పేర్కొన్నారు. నిపుణుల వివరణ ప్రకారం.. హార్మోన్ మాత్రల్లో ఉండే ఈస్ట్రోజెన్ అనే పదార్థం రక్తం గడ్డ కట్టే ప్రభావాన్ని పెంచుతుందని తెలియజేశారు. సాధారణంగా రక్తంలో గడ్డకట్టే ప్రక్రియ సహజమే అయినప్పటికీ.. ఈస్ట్రోజెన్ ఎక్కువ మోతాదులో ఉంటే ఇది ప్రమాదకరం అవుతుంది. గడ్డ కట్టడం వల్ల మెదడుకు రక్తం సరఫరా తగ్గి పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువవుతుంది. ఇంకొక ముఖ్యమైన అంశం ఏమిటంటే.. పొగ తాగడం, అధిక బరువు, మైగ్రేన్ లాంటి పరిస్థితులు ఉంటే ఈ ప్రమాదం మరింత పెరుగుతుంది. ప్రత్యేకించి ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరోన్ కలిపిన హార్మోన్ మాత్రల్లో ఉండే కృత్రిమ ఈస్ట్రోజెన్ వల్ల ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వజైనల్ రింగ్, ప్యాచ్ లాంటి ఇతర హార్మోన్ల పద్ధతుల వాడకం కూడా పక్షవాతం ప్రమాదాన్ని పెంచే అవకాశం ఉంది. అయితే ఇది చాలా అరుదైన ప్రమాదం మాత్రమే. 4,700 మందిలో ఒక్కరికి మాత్రమే ఇది సంభవించవచ్చు. కానీ ఈ మాత్రలు వాడే మహిళల సంఖ్య భారీగా ఉండటం వల్ల.. మొత్తం మీద ఈ ప్రమాదం అందరికీ పెద్ద సమస్యగా మారుతుంది. అయితే ఈ ప్రమాదాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. గర్భనిరోధక మందులు వాడటం వల్ల కలిగే ప్రమాదాలతో పాటు, గర్భధారణ సమయంలో కూడా రక్తం గడ్డ కట్టే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుందని కూడా తెలుసుకోవాలి. అందువల్ల తల్లి బిడ్డ ఆరోగ్య ప్రయోజనాలను అన్నింటినీ పరిగణించి జాగ్రత్తగా ఎంచుకోవడం అవసరం. ఈ అంశంపై మరింత పరిశోధనలు జరపాల్సిన అవసరం ఉంది. మహిళలు తమ శరీరానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు పూర్తి సమాచారం కలిగి ఉండటం చాలా అవసరం. ఈ మాత్రలు వాడటం వల్ల కొంతమేర రక్తం గడ్డకట్టే ప్రమాదం పెరుగుతుందని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి. కానీ ప్రతి వ్యక్తి పరిస్థితి వేరు కావడం వల్ల వైద్యులతో మాట్లాడి, ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఇలాంటి మందుల వాడకానికి ప్రత్యామ్నాయాలు ఉంటే అవి కూడా పరిశీలించాల్సి ఉంటుంది.




# ‘కన్నప్ప’ ట్రైలర్‌కు ముహూర్తం ఫిక్స్!

మంచు ఫ్యామిలీ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కన్నప్ప చిత్రం నుంచి మేకర్స్ ట్రైలర్ అప్డేట్‌ను పంచుకున్నారు. కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌లో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చారిత్రక చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్రతారలు కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. భారీ బడ్జెట్‌తో రాబోతున్న చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమా ట్రైలర్‌ను శుక్రవారం(జూన్ 13) రోజున విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ఎక్స్ వేదికగా ప్రకటించింది.

## సముద్ర అందాలను ఆస్వాదిస్తున్న జాక్వెలిన్ ఫెర్నాండేజ్





## డ్యూయల్ రోల్‌లో కార్తీ.. ‘సర్దార్ 2’ సమాప్తం!

‘సర్దార్’ సీక్వెల్ ‘సర్దార్ 2’ షూటింగ్ సమాప్తం అయింది. హీరో కార్తీ, దర్శకుడు పీఎస్ మిత్రన్ కాంబినేషన్‌లో రూపొందిన స్పై యాక్షన్ డ్రామా ‘సర్దార్’. 2022 అక్టోబరులో విడుదలైన ఈ సినిమా సూపర్‌హిట్‌గా నిలిచింది. తాజాగా కార్తీ, పీఎస్ మిత్రన్ కాంబినేషన్‌లోనే ‘సర్దార్’ సినిమాకు సీక్వెల్‌గా ‘సర్దార్ 2’ రానుంది. ఈ సీక్వెల్ చిత్రీకరణ పూర్తయినట్లుగా మేకర్స్ వెల్లడించారు. కార్తీ టైటిల్ రోల్‌లో నటించిన ఈ చిత్రంలో మాళవికా మోహనన్, ఆషికా రంగనాథ్, రజీషా విజయన్ హీరోయిన్లుగా నటించగా, ఎస్‌జే సూర్య పవర్‌ఫుల్ పాత్రలో నటించారు. ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్. లక్ష్మణ్ కుమార్ ఈ సినిమాను నిర్మించారు. “పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. త్వరలోనే ఇతర వివరాలను వెల్లడిస్తాం” అని చిత్రయూనిట్ పేర్కొంది. ఇక ‘సర్దార్’ సినిమాలో తండ్రీకొడుకులుగా కార్తీ ద్విపాత్రాభినయం చేశారు. సీక్వెల్‌లోనూ ద్విపాత్రాభినయం చేసినట్లుగా తెలుస్తోంది. ఈ చిత్రానికి సంగీతం: యువన్ శంకర్ రాజా.

## మాల్దీవులకి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికైన కత్రినా కైఫ్




పర్యాటకులకి మాల్దీవ్స్ ఎంతటి ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తుందనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నీలి రంగు సముద్రం చూస్తుంటేనే మనసు పులకరించిపోతుంది. అయితే మాల్దీవ్స్ జీవితంలో ఒక్కసారైన చూడాలని చాలా మందికి కల ఉంటుంది. ఆ కలని కొందరు సాకారం చేసుకుంటున్నారు. అయితే ఇప్పుడు మాల్దీవులకి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా కత్రినా కైఫ్ ఎంపికయింది. మాల్దీవులను ప్రముఖ పర్యాటక గమ్యంగా పరిచయం చేయడంలో భాగంగా కత్రినాని అంబాసిడర్‌గా ఎంపిక చేసినట్టు మాల్దీవుల టూరిజం ప్రమోషన్ సంస్థ అయిన మాల్దీవ్స్ మార్కెటింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ కార్పొరేషన్ (%వీఫీ=జ%) తాజాగా ప్రకటించింది. కత్రినా కైఫ్ రాయబారిగా ఎంపిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ.. మాల్దీవులు అనేవి సహజసిద్ధమైన అందం, ఎంతో ప్రశాంతంగా ఉండే ప్రదేశం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటకులని పెంచేందుకు, వారికి అత్యుత్తమ అనుభవాలను అందించేందుకు నా వంతు కృషి చేస్తానని కత్రినా స్పష్టం చేశారు. మరోవైపు, మాల్దీవ్స్ రాజకీయంగా కూడా భారత్ సంబంధాలు మెరుగుపరచుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తుంది. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముఇజ్జు ఇచ్చిన ఆహ్వానానికి సానుకూలంగా స్పందించిన , భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూలై నెలలో మాల్దీవులకు వెళ్లే అవకాశముందంటూ నెట్టింట ప్రచారం జరుగుతుంది. ఇదే నిజమైతే ముఇజ్జు అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని మోదీ మొదటి పర్యటన అవుతుంది. కత్రినా కైఫ్ గ్లోబల్ అంబాసడర్‌గా, మరోవైపు ప్రధాని మోదీ పర్యటన ..ఈ రెండు సంఘటనలూ మాల్దీవులను ఒక ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా బలోపేతం చేయడం ఖాయం అని నెటిజన్స్ అంటున్నారు.




# ఉస్తాద్ భగత్ సింగ్ యాక్షన్‌కి టైమ్ ఫిక్స్.. షెడ్యూల్ ఎన్ని రోజులు అంటే..!

రాజకీయాల వలన కొన్నాళ్ల పాటు సినిమా షూటింగ్స్‌కి దూరంగా ఉన్న పవన్ కళ్యాణ్ ఇప్పుడు తను కమిటైన ప్రాజెక్ట్‌లు పూర్తి చేసే పనిలో పడ్డారు. దాదాపు రెండేళ్ల క్రితం మేనల్లుడు సాయి దుర్గా తేజ్ తో కలిసి ‘బ్రో అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన పవన్ ఆ తర్వాత వెండితెరపై కనిపించింది లేదు. జూలై 28, 2023లో పవన్ చివరి చిత్రం విడుదల అయ్యింది . అయితే ‘హరి హర వీరమల్లు’తో ఈ నెల 12న థియేటర్లలోకి వస్తారని పవన్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూశారు. కాని పలు కారణాల వలన ఈమూవీ మళ్లీ పోస్ట్ పోన్ అయింది. మరోవైపు తాను కమిట్ అయిన ఓజీ చిత్ర షూటింగ్ కూడా పూర్తి చేసినట్టు తెలుస్తుంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 25న విడుదల చేయనున్నారు. పవన్ కమిటైన మరో చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. గబ్బర్ సింగ్ చిత్రం తర్వాత హరీష్, పవన్ కాంబోలో రూపొందుతున్న ఈ సినిమా ఎప్పుడు సెట్స్ పైకి వెళుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా గమనిస్తూ వస్తున్నారు. ఎట్టకేలకి దీనిపై హరీష్ శంకర్ క్లారిటీ ఇచ్చారు. ఇటీవల కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న హరీశ్ శంకర్ జూన్ రెండవ వారంలో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా షూటింగ్ ప్రారంభం కానుందని తెలియజేశారు. సినిమా షూటింగ్ ప్రారంభానికి ముందు స్వామివారి ఆశీస్సులు కోసం తిరుమలకు వచ్చామని హరీష్ తెలియజేయడంతో పవన్ అభిమానుల ఆనందానికి అవధులు లేవు. అయితే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా శ్రీలీల హీరోయిన్ గా దర్శకుడు హరీష్ శంకర్ కలయికలో వస్తున్న అవైటెడ్ మాస్ మసాలా ఎంటర్టైనర్ “ఉస్తాద్ భగత్ సింగ్” చిత్రం చాలా కాలం గ్యాప్ తర్వాత ఫుల్ లెంగ్త్ షెడ్యూల్ షూటింగ్ కి సిద్ధం అయ్యింది. ఈరోజు (జూన్ 10) నుంచి హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో పునః ప్రారంభం అయ్యినట్టు సమాచారం. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ లేని సన్నివేశాలతో షూటింగ్ ప్రారంభించినట్టు తెలుస్తుండగా, జూన్ 12 లేదా 13వ తేదీన పవన్ సెట్స్ లో జాయిన్ అవుతారని టాక్. ఈ షెడ్యూల్ మొత్తం 30 రోజుల పాటు జరగనుంది. చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్నారు. వచ్చే ఏడాది ఈ చిత్రాన్ని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332